తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి

గురువారం 14 ఆగష్టు 2025

పేజీలు : 8

Follow :


# అర్మీ జవాన్‌కు జన నివాళ్లు

○సైనిక లాంఛనాలతో జవాన్ అనిల్ అంత్యక్రియలు ○హాజరైన ఇల్లందు, వైరా ఎమ్మెల్యేలు





3



## తుంగతుర్తి లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వినియోగంలోకి వచ్చేనా.?

తిరుమలగిరిలోనే ప్రైవేటు భవనంలో కొనసాగుతున్న క్యాంపు కార్యాలయం

2

## రైతులు వరి పంటలకు మోతాదుకు మించి ఎరువులు వాడకూడదు

### జిల్లా వ్యవసాయ అధికారి జి. శ్రీధర్ రెడ్డి



**పెన్ పహాడ్ ఆగస్టు 13 (జనంసాక్షి) :** రైతులు వరి పంట పొలాలకు మోతాదుకు మించి ఎరువులను వాడవద్దని జిల్లా వ్యవసాయ అధికారి జి. శ్రీధర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల వ్యవసాయ అధికారి బి అనిల్ కుమార్ తో కలిసి మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలోని ఎరువుల దుకాణం, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని సందర్శించి ఎరువుల స్టాక్ లిస్టు , బిల్లు పుస్తకాలు, స్టాక్ రిజిస్టర్లు తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని చీదెళ్ళ, నారాయణ గూడెం, అనంతారం సహకార సంఘాలలో అదేవిధంగా ప్రైవేట్ వ్యాపారుల దగ్గర 225 మెట్రిక్ టన్నుల యూరియా ప్రస్తుతం అందుబాటులో ఉందని యూరియా కొరత లేదని, రైతులు యూరియా గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రతి ఒక్క రైతు ఎరువులు కొనుగోలు చేసేటప్పుడు ఆధార్ కార్డు తీసుకొని ఈపాస్ ద్వారా కొనుగోలు చేయాలని సూచించారు.

## సూర్యాపేట జిల్లాకు రెడ్ అలర్ట్

- ○ ప్రకటించిన వాతావరణ శాఖ
- ○ జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్ష సూచన
- ○ మూడు రోజులపాటు వర్షాలు
- ○ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- ○ సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా మరో మూడు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని, ఈ మేరకు వాతావరణ శాఖ సూర్యాపేట జిల్లాకు రెడ్ అలర్ట్ ప్రకటించడం జరిగింది. ఇప్పటికే చెరువులు కుంటలు వాగులు పూర్తిస్థాయిలో నిండి ఉన్నాయి. భారీ వర్షాలు ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని, కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు.ఎక్కడైనా రోడ్లపై నుండి నీటి ప్రవాహం ఉధృతంగా ఉంటే అలాంటి కల్వర్టులు, వంతెనలు

మిగతా 2లో

## విద్యార్థులు తన కారులో స్కూల్‌కు తీసుకు వెళ్లిన జిల్లా కలెక్టర్

### మఠంపల్లి, చౌటపల్లి చెరువులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** మఠంపల్లి - రఘునాథపాలెం రోడ్డులో మఠంపల్లి బ్రిడ్జి వద్ద నీరు పొంగి ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రఘునాథపాలెం వెళ్లే మోడల్ స్కూల్ విద్యార్థులు వాగు దాటేందుకు ఇబ్బంది పడుతుండటాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ గమనించి తన కారులో ఎక్కించుకొని మఠంపల్లి మోడల్ స్కూల్ కు క్షేమంగా తీసుకెళ్లారు.ఒక వేళ రాత్రి వరకు వరద తగ్గకపోతే రాత్రికి భోజనం ఏర్పాటు చేసి వర్షం తగ్గిన తర్వాత వాహనం ఏర్పాటు చేసి విద్యార్థులను వారి ఇంటికి పంపించాలని అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ స్వయంగా తన కారులో తీసుకువెళ్లి పాఠశాలలో వదలడమే కాకుండా క్షేమంగా తిరిగి వారి ఇళ్లకు చేరేలా తీసుకున్న శ్రద్ధ, వారి పట్ల జిల్లా కలెక్టర్ చూపించిన ప్రేమ,శ్రద్ధలపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. అంతకు ముందు మఠంపల్లి మండలం చౌటపల్లి గ్రామంలో మేళ్లచెర్వు వెళ్లే రోడ్డు బ్రిడ్జిపై చెరువు నుండి నీరు ఉధృతంగా ప్రవహించటంతో ప్రజలను బ్రిడ్జి పై నుండి వెళ్లకుండా గ్రామ పంచాయతీ సిబ్బంది అక్కడే ఉండాలని ఆదేశించారు.ఆర్డీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ మంగా రాథోడ్, అధికారులు, సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.





## మూసి పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 13 (జనంసాక్షి):** నిరంతరం వర్షాల దృష్ట్యా రానున్న రెండు రోజుల్లో జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిసిపి జి.సుధీర్ బాబు కోరారు. బుధవారం మండలంలోని జూలూర్ రుద్రవెల్లి బ్రిడ్జి ను డిసిపి జి.సుధీర్ బాబు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాల్లో పలుచోట్ల భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు, కుంభవృష్టి కురిసే ప్రమాదం ఉందని ఐఎండీ హెచ్చరికలు జారీ చేసిందని, 20 సెంటీమీటర్లకుపైగా వర్షపాతం నమోదవుతుందని సూచించారు. రైతులు జాగ్రత్తగా ఉండాలని,ప్రజలు చెట్ల కింద ఉండకూడదని, ప్రజలు పాతబడిన మట్టి గోడలు ఇండ్లలో ఉండకూడదని అన్నారు. కరెంటు స్తంభాల కు

మిగతా 2లో

# హెడ్ కానిస్టేబుల్ సైదులు కుటుంబానికి చేయూత

## రెండు లక్షల రూపాయల చెక్కును అందజేసిన జిల్లా ఎస్ పీ శరత్ చంద్ర పవర్

**కనగల్, ఆగస్టు 13 (జనంసాక్షి)**

కనగల్ పోలీస్ స్టేషన్లో ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తూ రోడ్డు ప్రమాదంలో ఇటీవల మరణించిన హెడ్ కానిస్టేబుల్ సైదులు కుటుంబానికి చేయూత కింద రెండు లక్షల రూపాయలను అతని భార్య లక్ష్మి కి జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ ఎస్పీ కార్యాలయంలో బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పి శరత్చంద్ర పవర్ మాట్లాడుతూ పోలీస్ శాఖ డిపార్ట్మెంట్లో పనిచేస్తు వీధి నిర్వహణలో మరణించినప్రతి పోలీస్ కుటుంబానికి పోలీస్ శాఖ సంక్షేమ సంఘం అండగానిలుస్తుందని తెలిపారు . ప్రభుత్వం తరపున సైదులు కుటుంబానికి రావలసిన అన్ని రకాల లబ్దిని త్వరగా అందేలా కృషి చేస్తానని ఎస్పీ తెలిపారు.



పోలీస్ శాఖ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జయరాజ్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



## మూసి పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

దూరంగా నిలబడలని సూచించారు. వాహనదారులు వాగులు దాటే ప్రయత్నం చేయ కండి చెరువులు, వాగులు, నాలాల వద్దకు వెళ్ళవద్దు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి లక్ష్మీనారాయణ, ఏసీపీ మధుసూదన్ రెడ్డి, సిఐ రాములు, ట్రాఫిక్ సిఐ ప్రభాకర్ రెడ్డి, ఎస్సై భాస్కర్ రెడ్డి, ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో భాస్కర్, ఆర్ఐ వెంకట్ రెడ్డి, ఇరిగేషన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వినియోగంలోకి వచ్చేనా.?

**తుంగతుర్తి జులై 22 (జనంసాక్షి) :**

గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు పరిష్కరించడం కోసం రాష్ట్రంలోని 119 నియోజకవర్గ కేంద్రాలలో కోటి రూపాయలు పైగా నిధులు వెచ్చించి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలను నిర్మించారు దానిలో భాగంగానే తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాపు కార్యాలయం ను తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో కోటి రూపాయల నిధులతో గత ప్రభుత్వంలో నిర్మించి అసెంబ్లీ ఎన్నికల ముందు హడావుడిగా అప్పటి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ప్రారంభోత్సవం చేశారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ప్రస్తుత ఎమ్మెల్యే మందుల సామేలు సైతం మళ్లీ ప్రారంభోత్సవం ఘనంగా చేశారు. ఏమైంది ఏమో కానీ ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నిరుపయోగంగా మారింది. కోటి రూపాయల పైగా నిధులు వెచ్చించి నిర్మించిన నూతన క్యాంప్ కార్యాలయం వినియోగంలోకి రాకపోవడంతో నిరుపయోగంగా మారింది. ఒకవేళ తుంగతుర్తి లో ఉన్న ఎమ్మెల్యే క్యాపు కార్యాలయం వినియోగంలోకి వస్తే ఇటు తుంగతుర్తి. మద్దిరాల. అటు నాగారం అరవ పెల్లి మండలాల ప్రజలకు అందుబాటులో ఉంటుంది తమ సమస్యల కోసం ఎమ్మెల్యేను కలవడం కోసం దూరంగా ఉన్న తిరుమలగిరి కి వెళ్లాల్సి రావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలోని 119 నియోజకవర్గ కేంద్రాల్లో ఎన్నికైన ఎమ్మెల్యే ప్రజలకు అందుబాటులో ఉండే నిమిత్తం ఎమ్మెల్యే నివాస గృహంతో పాటు





ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేయాలని మంచి ఉద్దేశంతో నియోజకవర్గానికి కోటి రూపాయలు మంజూరు చేసింది అందులో భాగంగా నియోజకవర్గ కేంద్రంలో 2018 సంవత్సరంలో అప్పటి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ క్యాంపు కార్యాలయ పనులకు శంకు స్థాపన చేశారు క్యాంపు నిర్మాణ పనులు మొదట నత్త నడకన సాగి పూర్తి కావడానికి ఐదు సంవత్సరాలు పైగా పట్టింది దీంతో 2023 ఎన్నికల ముందు పనులు పూర్తిగా త్వరితగతిన పూర్తి చేసి ఎన్నికల కోడ్ కూయకముందే అప్పటి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ నూతన ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని అట్టహాసంగా ప్రారంభోత్సవం చేశారు ఇప్పటివరకు ఎన్నికైన ఎమ్మెల్యేలందరూ తమ నివాస భవనాలను తిరుమలగిరికే పరిమితం చేస్తున్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే మందుల సామిల్ తిరుమలగిరి మండల కేంద్రంలోని ప్రైవేట్ భవనంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఏర్పాటు చేసుకుని అక్కడి నుండే అధికారులతోటి సమీక్షలు జరుపుతున్నారు. దీంతో తుంగతుర్తి లో ఉన్న క్యాంపు కార్యాలయం నిరుపయోగంగా మారింది. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో తుంగతుర్తి మంజూరైన క్యాప్ కార్యాలయం తిరుమలగిరి మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని కొందరు టిఆర్ఎస్ నాయకులు ప్రయత్నించడంతో తుంగతుర్తిలో ఏర్పాటు చేయాలని అఖిలపక్ష ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు చేశారు దీంతో అధికారులు దిగివచ్చి తుంగతుర్తి లోనే క్యాప్ కార్యాలయం ఏర్పాటు చేశారు. ప్రస్తుత ఎమ్మెల్యే తుంగతుర్తి మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయాన్ని వినియోగం తెచ్చి ఇక్కడ నుండే అధికారులతో సమీక్షలు నిర్వహిస్తే తుంగతుర్తి మద్దిరాల నాగారం నూతనకల్లు మండలాల ప్రజలకు అందుబాటులో ఎమ్మెల్యే ఉండే అవకాశం అవకాశం ఉందని ఈ మండలాల ప్రజలు కోరుతున్నారు ఇప్పటికైనా అధికారులు ఎమ్మెల్యే స్పందించి తుంగతుర్తి లో నూతనంగా నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోనే ఉండి ఇక్కడి నుండే ప్రభుత్వానికి సంబంధించిన సమీక్షలు జరపాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు

# సూర్యాపేట జిల్లాకు రెడ్ అలర్ట్

దాటవద్దని,ప్రమాదాల బారిన పడవద్దని సూచించారు.జిల్లా పోలీస్ శాఖ అంతా అప్రమత్తంగా ఉన్నారని, సెలవులు రద్దు చేసి విధుల్లో నియమించడం జరిగిందని తెలిపారు.ప్రమాదాలు స్థలాలు నాళాలు, వంతెనలు, కల్వర్టు ల వద్ద పికెట్ ఏర్పాటు చేశామన్నారు.వరద నీరు వంతనెలపై నుండి ప్రవహిస్తే వాహనాలతో వంతెనలు దాటవద్దని కోరారు. ప్రజలు పోలీసు వారి సూచనలు పాటించాలన్నారు. అత్యవసర సమయంలో డయల్ 100, సూర్యాపేట పోలీస్ కంట్రోల్ రూమ్ కు 8712686026 ఫోన్ చేయాలని తెలిపారు.



# రిజర్వేషన్లకు మతం రంగెందుకు..?

## బిసి రిజర్వేషన్లను అడ్డుకుంటున్న బిజెపి

## సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్

**ఖమ్మం (జనంసాక్షి)**



రిజర్వేషన్ల సమస్యకు బిజెపి మతం రంగు ఎందుకు పులుముతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ప్రశ్నించారు. రిజర్వేషన్లను అడ్డు కునేందుకు బిజెపి ప్రయత్నిస్తుందని ఆయన ఆరోపించారు. బుధవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. జనాభా ప్రాతిపదికన బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్న నేపథ్యంలో దానిని అడ్డుకునేందుకు బిజెపి ప్రయత్నిస్తుందని దానికి –మతం రంగు పూస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తుందన్నారు. ముస్లిం రిజర్వేషన్ ఇప్పుడే కల్పించారా అని సురేష్ ప్రశ్నించారు. మతం మాటున లబ్ది పొందుతున్న బిజెపి మత రాజకీయాలను, మతోన్మాదాన్ని ప్రోత్సహిస్తుందని –ఆరోపించారు. కమ్యూనిస్టులను విమర్శించే అర్హత బిజెపి పార్టీకి లేదని కమ్యూనిస్టులవి త్యాగాలైతే బిజెపివి – భోగాలని సురేష్ తెలిపారు. తెలంగాణ ప్రజల ముందు బిజెపి ద్రోహిగా నిలబడక తప్పదని సురేష్ హెచ్చరించారు. బిసి రిజర్వేషన్ల కోసం జరుగుతున్న ప్రయత్నంలో బిజెపి కలిసి రావాలని కేంద్రంలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని అడ్డుకునే ప్రయత్నం చేస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు –అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. అధికార యంత్రాంగం సైతం ప్రజలను అప్రమత్తం చేయాలని లోతట్టు ప్రాంతాల ప్రజలకు అన్ని రకాలుగా అందుబాటులో ఉండాలని ఆయన కోరారు.


# ఘనంగా ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవం

**కోదాడ, ఆగష్టు 13( జనం సాక్షి):**

అఖిల భారత విద్యార్థి సమాఖ్య 90వ ఆవిర్భావ దినోత్సవం కోదాడ పట్టణంలో శ్రీవిద్య జూనియర్ కళాశాల వద్ద విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహించారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ జండాను ఆవిష్కరించారు ఈ సందర్బంగా ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు చేపూరి కొండలు, సూర్యాపేట జిల్లా కార్యదర్శి తమ్మనబోయిన నరేష్, మాట్లాడుతూ భారతదేశంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా చేసిన పోరాటాలలో పాల్గొన్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్. స్వతంత్ర ఉద్యమంలో విద్యార్థులను, యువతను భాగస్వామ్యం చేసి స్వరాజ్యం సాధనకై పోరాటం నిర్వహించిందని ఆ క్రమంలో భారతదేశానికి స్వతంత్రం సిద్ధించడంలో కీలక పాత్ర పోషించిందని ఆయన అన్నారు. స్వతంత్ర అనంతరం శాస్త్రీయ విద్యా విధానం అదేవిధంగా ప్రభుత్వ విద్యాకు అధిక నిధులు కేటాయించాలని ప్రభుత్వ విద్య పరిరక్షణకై అనేక పోరాటాల నిర్వహించిందని వారు అన్నారుతెలంగాణ రాష్ట్రంలో మార్పుపేరుతో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెల పూర్తయినప్పటికీ విద్యాశాఖ మంత్రి నియమించకుండా బడ్జెట్లో కేవలం 7.3% నిధుల కేటాయించిందని పార్టీ మేనిఫెస్టోలో విద్యారంగానికి 15% నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు కానీ దానికి భిన్నంగా బడ్జెట్లో కేవలం 7.3 శాతం నిధులు కేటాయించి రెండు సంవత్సరాలు కావస్తున్న విద్యాశాఖ మంత్రిని నియమించకుండా, సుమారుగా 8000 కోట్ల




ఫీజు రియంబర్స్మెంట్ నిధులు ప్రజల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతూ విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని దీనికి వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమించాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సాత్విక్ ,నిరంజన్, విజయ్, నందు, భారతి ,శైలజ ,విజయ ,వసంత, మౌనిక, ప్రత్యూష, నజీమ, జానకి ,అనిరుద్, శివ ,లక్ష్మణ్, శ్రీధర్, రఘు, చందు ,తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**చందంపేట ఆగష్టు 13(జనంసాక్షి)**

నేరేడుగొమ్ము మండలంలోని కాచరాజుపల్లి గ్రామానికి చెందిన నేతాల జయమ్మ - అంజయ్య గారి కుమారుడు వివాహ వేడుక మహోత్సవ కార్యక్రమంలో భాగంగా నేడు చందంపేట మండలంలోని పోలేపల్లి గేట్ ధనలక్ష్మి గార్డెన్ లో జరిగిన వివాహ వేడుక మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,మండల ముఖ్య నాయకులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, %చీూఖ×% నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### భారీ నుంచి అతిభారీ వర్షాలు ఉన్నందున

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ఆత్మకూర్ ఎం తహశీల్దార్ వి లావణ్య..

**ఆత్మకూర్ ఎం, ఆగస్టు 13 ( జనం సాక్షి )**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ ఆదేశముల ప్రకారం రాబోవు రెండు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షములు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని ప్రజలెవరూ అత్యవసరం అయితే తప్ప బయటకు రావొద్దని తెలియజేస్తున్నామని తహశీల్దార్ వి లావణ్య అన్నారు. అలాగే విద్యుత్ స్తంభాల వద్ద కానీ, చెట్ల కింద కానీ, వరద ప్రదేశములో కానీ నిలబడకూడదని, అత్యవసరం అయితే జాగ్రత్తలు పాటిస్తూ బయటకు రావాలని ఈ రెండు రోజులు జాగ్రత్తగా ఉండాలని తెలియజేస్తూ పట్టణ ప్రజలకు ఏదేని అత్యవసర సమస్యలు ఎదురనట్లతే వెంటనే ఈ చరవాణి నెంబర్లకు: 9866210300, 9133425868 కాల్ చేసి సంప్రదించవలసిందిగా కోరుచున్నామని తహశీల్దార్ వి లావణ్య పత్రికా ప్రకటన విడుదల చేసారు.

# విదేశీ బహుళజాతి సంస్థలు గోబ్యాక్

**కోదాడ, ఆగస్టు 13 (జనం సాక్షి):**

కోదాడ బస్టాండ్ సెంటర్లో సంయుక్తా కిసాన్ మోర్చాపిలుపు మేరకు వామపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో స్వేచ్ఛ వాణిజ్యాన్ని నిరసిస్తూ విదేశీ బహుళ జాతి కంపెనీలు ఇండియా నుండి వెళ్లిపోవాలని వాటికి ఆహ్వానం పలుకుతున్న ప్రధాని మోడీ మరియు ట్రంప్ ల బొమ్మలను తగలబెట్టారు అనంతరం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొడ్డ వెంకటయ్య పాల్గొని మాట్లాడుతూ స్వేచ్ఛ వాణిజ్యం పేరుతో దేశంలో అనేక విదేశి బహుళ జాతి సంస్థలు ప్రవేశించి దేశ ఆర్థిక వ్యవస్థను లూటీ చేస్తున్నాయని అన్నారు .దేశంలో సుమారు 40 వేల ఎం ఎన్ సి లు ఉన్నాయి, విత్తనాలలో కార్గిల్,మోనోశాంటో,సిజెంటా, ఆహార రవాణా వస్తువుల విక్రయాలలో అమెజాన్,వాల్ మార్ట్,మిడ్ ల్యాండ్,ఊబర్,లాంటి అనేకం పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన విదేశీ బహుళ జాతి సంస్థలను బహిష్కరించాలని అన్నారు. సమగ్ర వాణిజ్య ఒప్పందాలపై సంతకాలకు ఆరాటపడిన మోడీ నేడు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మన వస్తువులపై 50 శాతం సుంకాలు విధిస్తుంటే నోరు మెదపడం లేదని అన్నారు. భారతదేశంలో అధికారంలో ఉన్న మోడి ప్రభుత్వం అవలంబిస్తున్న తప్పుడు విధానాల వలన దేశ సంపదను దోచుకోవడానికి కార్పోరేట్ కంపెనీలు ఇబ్బడి ముబ్బడిగా ముందుకు వస్తున్నాయని అన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా దేశ ప్రజానీకం సంఘటితమై క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో విదేశీ కార్పొరేట్ శక్తులను తరిమికొట్టాలని తెలియజేశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అధికార మదంతో భారతదేశంపై అధిక సుంకాలు విధిస్తూ తన అహంకారపు ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్నాడని, ఇది తన సామ్రాజ్యవాద పొగరుబోతు తనానికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంల సిఐటియు జిల్లా నాయకుడు మిట్టగనుపుల ముత్యాలు, అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి, రైతు కూలీ సంఘం నాయకులు పాల్గొన్నారు.




## మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన : విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించిన ప్రిన్సిపల్

**దేవరకొండ, ఆగష్టు 13(జనం సాక్షి)**




మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని దేవరకొండ ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) ప్రిన్సిపల్ డాక్టర్ రమావత్ రవి అన్నారు. బుధవారం మాదకద్రవ్యాల నిర్మూలన, నిరోధక ప్రతిజ్ఞ అనే కార్యక్రమాన్ని నిర్వహించి,ఈ సందర్భంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ యువత పెడదారి పట్టకుండా మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, సిగరెట్, బీడీ గుట్కా, మద్యం, గంజాయి తీసుకోవడం ద్వారా క్యాన్సర్ భారిన పడే ప్రమాదం ఉందని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి .కోటయ్య అకాడమీ కోఆర్డినేటర్ సి.లింగమయ్య, సి.హెచ్ .లింగారెడ్డి, డాక్టర్ వి. మకట్లాల్,అరిఫా తదితర అధ్యాపకులు,అధ్యాపకేతరులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్మీ జవాన్‌కు జన నివాళ్లు

### సైనిక లాంఛనాలతో జవాన్ అనిల్ అంత్యక్రియలు

### హాజరైన ఇల్లందు, వైరా ఎమ్మెల్యేలు

**కారేపల్లి కారేపల్లి, అగష్టు13(జనంసాక్షి)**

అనిల్‌కుమార్ మృతదేహాన్ని విజయవాడ వరకు ప్రత్యేక విమానంలో తీసుకవచ్చి అక్కడి నుండి సైనిక వాహనం లో అనిల్‌కుమార్ స్వగ్రామం కారేపల్లి మండలం సూర్యతండాకు తీసుకవచ్చారు. దారి పొడవునా అనిల్ కుమార్ మృతదేహానికి పూలు చల్లుతూ జనం నివాళ్లు అర్పిస్తూ జై జవాన్ అంటూ నినాదాలు చేశారు.

**యువత మోటర్ సైకిల్ ర్యాలీ**

చిన్నతనంలో దేశం కోసం సరిహద్దులో కాపలా కాస్తు ప్రమాదంలో అసువులు బాసిన బానోత్ అనిల్‌కుమార్ దేశభక్తి, ధైర్య సాహసాలు ఇక్కడి యువత లో ఉత్తేజాన్ని నింపాయి. దీంతో అనిల్ అంత్యక్రియలు సందర్బంగా సైకిన వాహనం ముందు డీజేలో దేశభక్తి గీతాలు ఆలపిస్తుండగా యువత మోటర్ ర్యాలీ జై జవాన్ అంటూ నినాదాలు మిన్నంటాయి. కారేపల్లి క్రాస్ రోడ్ నుండి సూర్యతండా వరకు ర్యాలీ నిర్వహించారు.

**అనిల్ సైనిక దుస్తులను భార్యకు అందజేత**

అసువులు బాసిన అర్మీ జవాన్ బానోత్ అనిల్‌కుమార్ సైనిక దస్తులు, భౌతికకాయంపై కప్పిన జాతీయ పతాకాన్ని సైనికాధికారులు అనిల్ కుమార్ సతీమణి రేణుకాకు అందజేశారు. ఈ సమయంలో భార్య రేణుకా తన భర్త దుస్తులను హత్తుకోని విలపిస్తున్న తీరుతో ప్రతి ఒక్కరి హృదయం ద్రవీంచింది. కన్న కొడుకు తమ కన్నుల నుండి శాశ్వతంగా కనుమరుగు అవుతుండటంతో అనిల్ కుమార్ తల్లిదండ్రులు మంగీలాల్, సాల్కులు కన్నీరుమున్నీరైనారు.

**సైనిక లాంఛానాలతో అనిల్ అంత్యక్రియలు**

అమరుడైన అర్మీ జవాన్ బానోత్ అనిల్ కుమార్ అంత్యక్రియలు సైనిక లాంఛనాలతో జరిగాయి. అనిల్‌కుమార్ కుటుంబానికి చెందిన వ్యవసాయ భూమిలో అంత్యక్రియాలు జరిపారు. అనిల్‌కుమార్ చితికి ఆయన కుమారుడు ఎనిమిది నెలల బాలుడి చేత నిప్పంటించారు. ఈసందర్బంగా సైనికాధికారులు గౌరవసూచకంగా మూడు రౌండ్లు గాలిలోకి కాల్పులు జరిపారు.

**నివాళ్లు ఆర్పించిన వైరా, ఇల్లందు ఎమ్మెల్యేలు**

అర్మీజవాన్ అనిల్ మృతదేహం సైనిక వాహనం వస్తుండగా తాళ్లగూడెం పోలీస్ స్టేషన్ వద్ద ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య శకటంపై ఉన్న అనిల్ భౌతిక దేహంపై పూలమాలలు ఉంచి నివాళ్లు అర్పించారు. కారేపల్లి క్రాస్ రోడ్‌లో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సైనిక వాహనం ఎక్కి అనిల్‌కుమార్ నివాళ్లు ఆర్పించినఅనంతరం అదే వాహనంలోనే సూర్యతండా చేరుకున్నారు. నివాళ్లు ఆర్పించిన వారిలో జాతీయ ఎస్టీ, ఎస్సీ కమీషన్ సభ్యులు హుస్సెన్ నాయక్ జాటోత్, మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్, బానోత్ చంద్రావతి, బానోత్ మంజులమదన్‌లాల్, సీపీఐ(ఎం) జిల్లా కమిటి సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు వజ్జా





రామారావు, తలారి దేవప్రకాశ్, బానోత్ బన్సీలాల్, అన్నవరపు కృష్ణ, కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, పెద్దబోయిన ఉమాశంకర్, అజ్మీర వీరన్న, బాణోత్ రాందాస్, అడ్డగోడ ఐలయ్య, బాణోత్ హిరాలాల్, గుగులోత్ భీముడు, దారావత్ వినోద్, బీఆర్ఎస్ నాయకులు లాకావత్ గిరిబాబు, ఉన్నం వీరేందర్, వాంకుడోత్ జగన్, దారావత్ మంగీలాల్, జడల వసంత, ఇస్లావత్ సుజాత, జర్పుల హచ్చు తదితరులు పాల్గొన్నారు.



# ముస్లింల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది

## దేవరకొండ మదర్సా మిస్బా ఉల్ ఉలూంకు పూర్వ వైభవం తెస్తాం:ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**దేవరకొండ, ఆగష్టు 13(జనంసాక్షి)**
ముస్లింల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని,ముస్లింలను కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటుందని,సంక్షేమ పథకాలలో ముస్లింలకు పెద్దపీట వేస్తామని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. బుధవారం దేవరకొండ పట్టణంలో ఎంతో చారిత్రాత్మక ప్రాముఖ్యత ఉన్న మదర్సా మిస్బా ఉల్ ఉలూంకు అయన సందర్శించారు.మదరసా సందర్శించిన ఎమ్మెల్యేకు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. మదర్సా మిస్బా ఉల్ ఉలూంలో ఉర్దూ బోధనా తరగతి గదులు, వంట గదులు క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు వంట గదుల సదుపాయం సరిగా లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, మదరసా నుండి అక్సా మజీద్ వరకు వెళ్లే దారిలో సీసీ రోడ్డు నిర్మించాలని మదరసా నిర్వాహకులు, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ మొహమ్మద్ యూనుస్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే ఎమ్మెల్యే బాలు నాయక్ స్పందించి వంటగది నిర్మాణ పనులకు కావలసిన వివరాలను వెంటనే ఆమోదించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ముస్లింలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీతోనే ముస్లింలకు రక్షణ ఉంటుందన్నారు. రాష్ట్రంలో ముస్లింల సంక్షేమానికి సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు. దేవరకొండ మదరసాకు పూర్వ వైభవం తెస్తామని, ముస్లింలను అన్ని రకాల ఆదుకుంటామని అన్నారు. అనంతరం చారిత్రాత్మక మదరసాను సందర్శించిన ఎమ్మెల్యే బాలునాయక్ కు ముస్లిం సమాజ పక్షాన ముఫ్తి జావీద్ హుస్సేన్ కృతజ్ఞతలు తెలిపారు. వారివెంట హబీబ్ మౌలానా, పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ మొహమ్మద్ యూనుస్ మున్సిపల్ కమిషనర్ సుదర్శన్, మాజీ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, మాజీ కౌన్సిలర్ మొహమ్మద్ రయీస్, వై ఎస్ కరుణాకర్, మఘార్ హుస్సేన్, మహమ్మద్ ఉమేర్, సాజిద్ హుస్సేన్, పున్న రవి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు షూస్ పంపిణీ..



**కనగల్, ఆగస్టు 13 (జనం సాక్షి)**
మండలంలోని తేల కంటి గూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు ఆ గ్రామ మాజీ సర్పంచ్ బొగరి రాంబాబు షూస్ పంపిణీ చేసి తన సేవ దాతృత గుణాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఎలాంటి మౌలిక సదుపాయాలు కావాలని తమ దృష్టికి తీసుకురావాలని పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు . మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమములో పాఠశాల హెచ్ఎం రజిత, ఉపాధ్యాయులు పాషా, పంచాయతీ కార్యదర్శి క్రాంతి, ఏఎన్ఎం, హైమావతి, ఎస్ హెచ్ జి అధ్యక్షురాలు రాధిక, నామ శ్రీనివాస్, బోగరి నరసింహ తదితరులు ఉన్నారు



# ప్రతి ఒక్కరు అంకాలమ్మ తల్లి అనుగ్రహం పొందాలి

## బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**చందంపేట ఆగష్టు 13 (జనం సాక్షి)**
ప్రతి ఒక్కరు అంకాలమ్మ తల్లి అనుగ్రహం పొందాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం చందంపేట మండలంలోని చిత్రియాల గ్రామంలో అంకాలమ్మ తల్లి జాతర సందర్భంగా అంకాలమ్మతల్లిని దర్శించుకొని మాజీ శాసనసభ్యులు రవీంద్ర కుమార్ గారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని అని ఆయన అన్నారు.అంకాలమ్మ తల్లి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఉండి సకాలంలో వర్షాలు కురిసి ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.అనంతరం మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ మండల కార్యదర్శి కేతావత్ శంకర్ నాయక్,రమావత్ మోహన్ కృష్ణ,బోయపల్లి రాములు గౌడ్, పోలగొని సత్యనారాయణ గౌడ్,వద్యా బాలు, గుండెబోయిన పవన్, సిగిలంపల్ల వెంకటయ్య,లింగం,ప్రశాంత్, శంకర్ గౌడ్,తదితరులు ఉన్నారు.



# యువత, విద్యార్థులు మాదకద్రవ్యాలకు చిత్తు కావొద్దు

## వాటిని వినియోగిస్తే బంగారు భవిష్యత్తు అంధకారం.. కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి..

**కోదాడ, ఆగస్టు 13 (జనం సాక్షి):**
యువత, విద్యార్థులు మాదకద్రవ్యాలను వాడడం వలన తమ భవిష్యత్ అంధకారం అవుతుందని కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి అన్నారు. నిషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం కోదాడ పట్టణంలో సన ఇంజనీరింగ్ కళాశాలలో మాదకద్రవ్యాల నిర్మూలన పై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మత్తుపదార్థాలు ఉపయోగించినా, రవాణా చేసిన, చట్టరీత్యా నేరమన్నారు. మత్తు పదార్థాల కేసులలో విద్యార్థులు ఉంటే మంచి భవిష్యత్తు కోల్పోయి జీవితం అంధకారం అవుతుందని తెలిపారు. కష్టపడి చదువుకొని జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకొని తల్లిదండ్రులకు ,ఉపాధ్యాయులకు ,మంచి పేరు తీసుకురావాలన్నారు. డ్రగ్స్ రహిత భారత దేశంగా తీర్చిదిద్దుతామంటూ మత్తుకు దూరంగా ఉండాలని డీఎస్పీ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి, అనంతగిరి ఎస్ఐ నవీన్ కుమార్, కళాశాల డైరెక్టర్ నవమన్, కృష్ణారావు నాగ ప్రసాద్ ,గోపిరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు..



## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి



**గుర్రంపోడు ఆగస్టు 13 (జనంసాక్షి)**
పురుగుల మందు తాగి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో మంగళవారం అర్ధరాత్రి చోట చేసుకుంది. స్థానిక ఎస్ఐ పసుపులేటి మధు తెలిపిన వివరాల ప్రకారం గుర్రంపోడ్ గ్రామానికి చెందిన మోపూరి లింగారెడ్డి(58) తన తల్లి వెంగమ్మసంవత్సరికం సందర్భంగా మందు తాగాడు. మందు ఎందుకు అంత ఎక్కువగా తాగావు.తాగకు అన్నం తిను అని కుటుంబ సభ్యులు అన్నందుకు నన్ను మా అమ్మ సంవత్సరికం రోజున కూడా మందు తాగొద్దంటారా అని ఇంట్లో వున్న బత్తాయికి కొట్టె మంగు మందు నగాటాను తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు 108 కి ఫోన్ చేసి నల్లగొండ ప్రభుత్వ దవఖానాకు తరలించగా పరిశీలించిన వైద్యులు అప్పటికి మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య,ఇద్దరు కుమార్తెలు,ఒక కూమారుడు ఉన్నారు. భార్య మోపూరి గోవిందమ్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## భారీ వర్షాల దృష్ట్యా మండల పరిధిలోని గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

### అత్యవసరం అయితే తప్ప ఎవరూ బయటికి వెళ్ళకూడదు.. మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య..




**మిర్యాలగూడ, ఆగస్టు 13 (జనంసాక్షి)**
రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రూరల్ ఎస్సై లక్ష్మయ్య అన్నారు ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ వాగులు, కాలువలు ఉధృతంగా ప్రహిస్తున్నాయని అలాంటి సమయంలో ఎవరూ కూడా వాగులు దాటే ప్రయత్నం చేయకూడదని, అత్యవసరం అయితే తప్ప ఎవరూ బయటికి వెళ్ళకూడదని ఆయన ప్రజలకు సూచించారు. అదేవిధంగా పాడుబడిన మిద్దెలు,పడిపోయే స్థితిలో ఉన్న ఇళ్లల్లో, చెట్లకింద, వాగుల వద్ద ఉండవద్దని సూచించారు. ముఖ్యంగా వచ్చే రెండు రోజులు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా ఇబ్బందులు కలిగితే వెంటనే 100 డయల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. వ్యవసాయ పనులు ప్రారంభం కావడంతో రైతులు పొలాల్లోకి వెళ్లి వర్షం కురుస్తున్న సమయంలో విద్యుత్ మోటార్ల వద్దకు వెళ్లి స్వీచ్ ఆన్ చేయవద్దని, రైతులు పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రోడ్ల పక్కన వున్న విద్యుత్ స్తంభాలు పట్టుకుంటే విద్యుత్ షాక్ కొట్టే ప్రమాదం ఉందని అప్రమత్తంగా ఉండాలని, అదేవిధంగా లావుడితండ రామన్నపేట వాగు మరియు తడకమళ్ళ గ్రామ శివారులోని పిల్లవాగు వరద వల్ల ఒక 1 లేదా రెండు అడుగుల ఎత్తు ప్రవహిస్తున్నందున అటువైపు ఎవరు నడవకుండా మోటార్ సైకిల్ పైన వెళ్లేటటువంటి వాహనదారులు ప్రజలు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## డిసిఈబి పరీక్ష ఫీజు తగ్గించాలని డిఈఓ కి వినతి పత్రం అందజేసిన బిస్మాట్ నేతలు

**భువనగిరి,ఆగస్ట్ 13 (జనం సాక్షి)**
డి సి ఈ బి పరీక్ష ఫీజు తగ్గించాలని బి స్మాట్ నేతల ఆధ్వర్యంలో డి ఈ ఓ కార్యాలయంలో ఏడి ప్రశాంత్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు . ఈ సందర్భంగా బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (బి స్మాట్ )రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడాల జలందర్ రెడ్డి మాట్లాడుతూ నల్లగొండ జిల్లాతో పోల్చినప్పుడు మన యాదాద్రి భువనగిరి జిల్లాలో డి సి ఈ బి కి ఫీజు ఎక్కువగా ఉందని ఈ విషయాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లాని ఏ డి ప్రశాంత్ రెడ్డికి వినతిపత్రం అందజేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా బి స్మాట్ అధ్యక్షులు మిరియాల దుర్గ ప్రసాద్ , కార్యదర్శి చిట్టి బాబు , కోశాధికారి ప్రభాకర్ రెడ్డి , రవీందర్ , ప్రేమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఉద్యమించాలి

## ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గోరేటి రాములు, ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ పిలుపు

**భువనగిరి, ఆగష్టు 13(జనంసాక్షి)**

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్మికులు తమ హక్కుల సాధన కోసం మరియు కార్మిక చట్టాల పరిరక్షణకై ఉద్యమించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి గోరేటి రాములు ఎండీ ఇమ్రాన్ పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జాతీయ కార్మిక సంఘాలు మరియు రైతు సంఘాల పిలుపు మేరకు భువనగిరిలోని భారత రాజ్యాంగ నిర్మాత బి. ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదురుగ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాములు, ఇమ్రాన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలలో భాగంగా 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్లు తెచ్చి కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ దేశంలో కార్మికులు యూనియన్ పెట్టుకునే హక్కు లేకుండా చేస్తుందని, ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటుపరం చేసి కార్పొరేట్ శక్తులకు, అదాని, అంబానీ లాంటి బడా పెట్టుబడిదారుల ఆస్తులు పెంచి కార్మికులను నిరుపేదలగా మార్చే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తుందని వారు ఆరోపించారు.



పబ్లిక్ సెక్టార్, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని, రైతు వ్యతిరేక 3 నల్ల చట్టాలను మరియు 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం ప్రతి కార్మికునికి 26 వేలు మరియు కనీస పెన్షన్ నెలకు రూ 5 వేలు ఇవ్వాలని, స్కీమ్ వర్కర్ లను క్రమబద్ధీకరించి ఉద్యోగ భద్రత కల్పించాలనీ, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని, మధ్యాహ్న భోజన వంట కార్మికులకు ప్రభుత్వమే వంట గ్యాస్ మరియి నిత్యవసర వస్తువులు సరఫరా చేయాలని, అసంఘటితరంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్, కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, జిల్లా కమిటీ సభ్యులు సామల భాస్కర్, పుట్ట రమేష్, ముంతాజ్ బేగం నాయకులు కాశపాక దయాకర్, గౌరవంతుల శ్రీనివాస్, మడుగుల స్వామి, బొజ్జ గణేష్, జహంగీర్, మల్లేష్, నరేష్, బోయిని బిక్షపతి, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# మేరిగ లక్ష్మి లేని లోటు కుటుంబానికి తీరని లోటు

## లక్ష్మి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూముల సురేష్ రావు



**పెన్ పహాడ్, ఆగస్టు 13 (జనంసాక్షి) :**

మేరిగ లక్ష్మిలేని లోటు కుటుంబానికి తీరని లోటని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూముల సురేష్ రావు అన్నారు. బుధవారం కొక్కిరేణి గ్రామంలో మాచారం మాజీ సర్పంచ్ ఇటికాల నాగేంద్ర తల్లి మేరిగ లక్ష్మి అనారోగ్యంతో మృతి చెందగా ఆమె పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇటికాల శ్రీనివాస్, శివ, నాగరాజు, సైదా తదితరులు ఉన్నారు.




# విద్యారంగ సమస్యలపై ఏఐఎస్ఎఫ్ సమరశీల పోరాటాలు

కారేపల్లి, అగస్టు13(జనంసాక్షి) :

విద్యారంగ సమస్యలపై ఏఐఎస్ఎఫ్ సమరశీల పోరాటాలు చేస్తుందని ఆ సంఘం జిల్లా నాయకులు సాయి, ఆకాశ్ అన్నారు. ఏఐఎస్ఎఫ్ అవిర్భవ దినోత్సవం సందర్భంగా బుధవారం కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట ఏఐఎస్ఎఫ్ పతాకాన్ని వారు అవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 90 ఏండ్ల ఏఐఎస్ఎఫ్ ఉద్యమ చరిత్రలో అనేక చరిత్రాత్మక పోరాటాలు నెరిపి విద్యరంగ పరిరక్షణకు పాటుపడిందన్నారు. విద్యాలయాల్లో మతోన్మాద విధానాలను ఎండగడుతూ శాస్త్రీయ విద్యకు పోరాడుతుందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న విద్య కాషాయాకీరణ పై విద్యార్థులను చైతన్యం చేసి శాస్త్రీయ దృక్పదం వైపు నడిపించటానికి ఉద్యమిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు కిరణ్, మహేష్, సాత్విక, నరేందర్, ఉమామహేశ్వరి, గోపి, నిహారిక తదితరులు పాల్గొన్నారు.

# పంబాల పర్వతాలును అభినందించిన ఎమ్మెల్యే బాలు నాయక్

**కొండమల్లేపల్లి, ఆగస్టు 13 (జనంసాక్షి):**

హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో పంబ ప్రదర్శన కళాసాహిత్య, సాంస్కృతిక, సామాజిక అంశాల అధ్యయనం అనే అంశంపై లోతైన పరిశోధన పూర్తి చేసి ఇటీవలే తన సిద్ధాంత గ్రంథాన్ని విశ్వవిద్యాలయానికి సమర్పించిన పంబాల పర్వతాలును దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అభినందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రాంతీయ జానపద కళలపై, ముఖ్యంగా సామాజికంగా వెనుకబడి, అనాదరణకు గురైన సమూహాలపై జరిగే ఇలాంటి పరిశోధనలు భవిష్యత్తు తరాలకు చరిత్ర, సాంస్కృతిక వారసత్వాన్ని చేరవేస్తాయని అన్నారు పర్వతాలు కృషి మరింత విస్తరించి ఇతర పీడిత వర్గాల సాహిత్య కళా చరిత్రలు వెలుగులోకి తీసుకురావాలని ఆయన అభిప్రాయపడ్డారు. అంతేకాక త్వరలోనే పంబాల పర్వతాలు అసిస్టెంట్ ప్రొఫెసర్ హోదాలో ఉన్నత స్థానాన్ని పొందాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో పర్వతాలు నుంచి పరిశోధనలు, పబ్లికేషన్లు, పుస్తకాల రూపంలో వెలువడి, విశ్వవిద్యాలయ స్థాయి పరిశోధనలో మార్గదర్శకంగా నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సాంస్కృతిక సంఘాల ప్రతినిధులు, విద్యావేత్తలు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టై, బెల్టు వితరణ

**కారేపల్లి, అగష్టు13(జనంసాక్షి) :**

రాజ్యసభ సభ్యురాలు గారపాటి రేణుకాచౌదరి జన్మదినాన్ని పురష్కరించుకోని పోలంపల్లి మాజీ సర్పంచ్ దారావత్ భద్రునాయక్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్ధులకు టై, బెల్టు, బ్యాడ్జ్, పెన్నులు, పెన్సిల్ ను వితరణచేశారు. పీఎస్ మోకాళ్లగుంపు, పీఎస్ పోలంపల్లి, యూపీఎస్ పోలంపల్లి గేటుతండా పాఠశాలల విద్యార్ధులకు వీటిని అందజేశారు. ఎంపీ రేణుక జన్మదిన కేక్ కట్ చేసి పంపిణిచేశారు. ఈసందర్భంగా దారావత్ భద్రునాయక్ మాట్లాడుతూ ఏజన్సీలో గిరిజనుల జీవనాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన వ్యక్తులలో ఎంపీ రేణుకాచౌదరి ఒకరన్నారు. ఏజన్సీలో విద్య, ఉపాధీకి రేణుకాచౌదరి ఎన్నో కార్యక్రమాలను చేపట్టారని గుర్తుచేశారు. ఈకార్యక్రమంలో హైచ్ఎంలు అజ్మీర వీరు నాయక్, అజ్మీర దస్రునాయక్, దారావత్ రాములునాయక్, మాజీ సర్పంచ్ అల్లం వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ ఎట్టి కోటేశ్వరరావు, ప్రభాకర్, మాజీ విద్యా కమిటీ చైర్మన్ లు లాకావత్ మంగీలాల్, బానోతు భీముడు, రాందాస్, జర్పల కిషన్, పండు వినాయక్, మోహన్ సింగ్, విష్ణు, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు



# గ్రామ సంఘం పదాధికారులకు , వివోఏ లకు ప్రత్యేక శిక్షణ తరగతులు

- గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్ ఆధ్వర్యంలో వృద్దుల,దివ్యాంగుల, కిషోర బాలికల నూతన సంఘుల ఏర్పాటు
- కొత్తగా సంఘాలలో చేరడం ద్వారా పొందే లబ్ధిని, లాభాలను తెలియజేయాలి
- మర్రిగూడ మండల సమైక్య ఏపిఎం వెంకటేశ్వర్లు





**మర్రిగూడ, ఆగస్టు13( జనం సాక్షి)**

గ్రామ సంఘం పదాధికారులకు మరియు వివో ఏ లకు ప్రత్యేక శిక్షణ తరగతులు, బుధవారం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్ ఆధ్వర్యంలో సామాజిక చేకూర్పు-నూతన స్వయం సహాయక సంఘాల ఏర్పాటు విభిన్న ప్రతిభావంతుల సంఘాలు, కిశోర బాలికల సంఘాలు ఏర్పాటుపైన గ్రామ సంఘం పదాధికారులకు మరియు వివో ఏ లకు ప్రత్యేక శిక్షణ తరగతులు మర్రిగూడ మండల సమాఖ్య కార్యాలయం లోనిర్వహించడం జరిగింది, మర్రిగూడ మండల సమైక్య ఏపిఎం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మిగిలిపోయిన సంఘాలలో చేరినటువంటి నాలుగు రకాలు మొదటిగా 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వరకు సంఘాల్లో చేరకుండా మిగిలిపోయిన పేద మహిళలను అందరిని సంఘాలలో చేర్పించాలని చెప్పడం జరిగింది. అలాగే 60 సంవత్సరాలు నిండిన వృద్ధ మహిళలను వృద్ధుల సంఘాలు ఏర్పాటు చేయాలని సూచించడం జరిగింది, 15 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల వరకు వయసు ఉన్న కిశోర బాలికలకు కిషోర్ బాలికల సంఘాలను ఏర్పాటు చేయాలని చూపించడం జరిగింది. అలాగే విభిన్న ప్రతిభవంతుల సంఘాలు తయారు చేయాలని సూచించడం జరిగింది. కొత్తగా సంఘాలలో చేరడం ద్వారా పొందేటువంటి లబ్ధిని, లాభాలను వారికి తెలియజేసి సంఘాలుగా తయారు చేయాలని దీని ద్వారా వారి ఆర్థిక, సామాజిక జీవన విధానంలో మార్పులు తీసుకువచ్చే విధంగా కృషి చేయాలని గురువారంనుండి గ్రామ పంచాయతీ లో అన్ని గ్రామ సంఘాల లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఈనెల చివరి వరకు సంఘాల ఏర్పాటు పూర్తి చేయాలి ఇట్టి సమావేశం మండల సమాఖ్య అధ్యక్షురాలు పద్మ, కార్యదర్శి మాధవి , కోశాధికారి అనూష , అన్ని గ్రామ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధి.కారులు, ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శి లు, సీసీ లు మరియు వి ఓఏలు పాల్గొన్నారు.

# కార్పోరేట్ శక్తుల నుంచి దేశ సంపదను కాపాడుకోవాలి

**వామపక్ష ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన**

బూర్గంపహాడ్ ఆగష్టు 13 (జనంసాక్షి)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- కార్పోరేట్ శక్తుల నుంచి భారతదేశ సంపదను కాపాడుకోవాలని వామపక్ష ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రమైన బూర్గంపహాడ్ అంబేద్కర్ సెంటర్లో నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ నిరసనలో వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ, సీపీఎం ఎంఎల్ మాస్లైన్, కేవీపీఎస్ సంఘాలు పాల్గొని తమన నిరసన తెలిపాయి. సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం దేశంలో ఉన్న సంపద కార్పోరేట్ శక్తులకు విదేశీయులు, స్వదేశంలోని బడా పెట్టుబడిదారులకు దోచిపెడుతుందని ఆరోపించారు. దేశసంపదను కాపాడుకోవడంతో పాటు కార్పోరేట్ శక్తులను దేశం నుంచి తరిమికొట్టాలని, విదేశీ వ్యవస్థ నశించాలని, అమెరికా పెత్తనం భారతదేశంపై లేకుండా చేయాలని డిమాండ్ చేశారు.మోదీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ప్రజాసంఘాలు ఏకమవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వామపక్ష ప్రజాసంఘాల నాయకులు పాపినేని సరోజిని, ఎస్ కె అబిదా, రాయల వెంకటేశ్వర్లు, పద్మ, సతీష్, రాంబాబు, బసవయ్య, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బహుజనులకు రాజ్యాధికారం తీసుకురావడమే బి.ఎస్.పి లక్ష్యం

**❑ బీఎస్పీ కి అధికారం ఇవ్వడం ద్వారానే బహుజన బిడ్డల అభివృద్ధి ❑ గుర్రాల దుర్గాభవాని..**

భద్రాచలం ఆగష్టు 13 (జనంసాక్షి)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- బహుజనులకు రాజ్యాధికారం తీసుకురావడమే బీఎస్పి పార్టీ లక్ష్యమని బిఎస్పి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి గుర్రాల దుర్గాభవాని అన్నారు. భద్రాచలం పట్టణ కేంద్రం బీఎస్పీ పార్టీ నియోజకవర్గ కార్యాలయం లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశంలో పార్టీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి గుర్రాల దుర్గాభవాని హాజరయ్యి ఆమె మాట్లాడుతూ అగ్రవర్ణ అది పచ్చ కులాలకు అధికారం తీసుకురావడానికి రక్షణ కల్పించడానికి ఎన్నో పార్టీలు పుట్టుకొచ్చాయని అందులో భాగంగానే కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ పార్టీలు ఉన్నాయని, ఆ తరహాలో పనిచేస్తున్నాయని తెలిపారు. ఈ కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ పార్టీలకు బహుజన బిడ్డలైన ఎస్సీ, ఎస్టీ బీసీ మత మైనారిటీ ప్రజలు అధికారంలోకి రావడం అభివృద్ధిలోకి రావడం ఏ మాత్రం ఇష్టం ఉండదని విమర్శించారు. ఈ పార్టీలు ఎన్నడూ భారత రాజ్యాంగాన్ని సంపూర్ణంగా అమలు జరపలేన్నారు. బీఎస్పీ అధికారంలోకి రావడం ద్వారానే భారత రాజ్యాంగం సంపూర్ణంగా అమలు జరపడం సాధ్యమవుతుందన్నారు. అగ్రవర్ణ ఆదిపత్య కులతత్వ భావజాలం కలిగిన పార్టీల కుట్రల నుండి బహుజన బిడ్డలను రక్షించుకోవడానికి పుట్టిన ఏకైక పార్టీ బిఎస్పి అని అన్నారు. భద్రాచలం నియోజకవర్గం ప్రాంతంలోని బహుజన బిడ్డల అభివృద్ధి జరగాలంటే కచ్చితంగా ఈ ప్రాంత ప్రజలు బిఎస్పీకి అధికారం ఇవ్వాలని తద్వారా బీఎస్పీ విధానమైన సర్వజనహితాయ, సర్వజన సుఖాయ అనే నినాదం లో భాగంగా ఎవరు ఎంత జనాభా ఉన్నారో వారికి అంత వాటా అన్ని రంగాలలో అందించే అవకాశం ఉంటుందని తెలిపారు. భద్రాచల నియోజకవర్గ ప్రజలు బిఎస్పిని ఆదరించి అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో భద్రాచలం నియోజకవర్గం అసెంబ్లీ అధ్యక్షులు కొండా చరణ్, ప్రధాన కార్యదర్శి తుర్రం రాజు, దుమ్ముగూడెం మండల అధ్యక్షులు కొండా పార్టీ ప్రమోద్, మండల ఉపాధ్యక్షులు జక్కా వెంకట్, బహుజన్ వాలంటీర్ ఫోర్స్ డివిజన్ కన్వీనర్ ములకాల సందీప్, పార్టీ సీనియర్ నాయకులు రవి తదితరులు పాల్గొన్నారు.

# ఆటోను ఢీకొన్న బైక్.. అక్కడికక్కడే ఇద్దరు మృతి..

ఖమ్మం రూరల్,ఆగష్టు 13:(జనంసాక్షి)

ఆటో టూవీలర్ ఢీకొన్న సంఘటనలో ఆటో డ్రైవర్, టూవీలరిస్ట్ ఇద్దరు అక్కడిక్కడే మృతి చెందిన సంఘటన రూరల్ మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం నగరం దానవాయిగూడెం కాలనీకి చెందిన పల్లపు. నరేష్ (28) ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. రోజు మాదిరిగానే మంగళవారం కూడా కిరాయికి వెళ్లాడు. అర్ధరాత్రి 12 దాటిన తరువాత రోజు మాదిరిగానే మంగళవారం కూడా కిరాయికి వెళ్లాడు. అర్ధరాత్రి 12 దాటిన తరువాత రూరల్ మండలం నాయుడుపేట వైపుకు కిరాయికి వెళు _ఒడగా మార్గమధ్యలో కరుణగిరి సమీపంలో గల మున్నేరు వంతెన మీదకు వెళ్లగానే వరంగల్ వైపు నుంచి అతివేగంగా వస్తున్న టూవీలర్ ఆటోను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆటో డ్రైవర్ నరేష్ కు బలమైన గాయాలవడంతో అక్కడికక్కడే మరణించాడు. కాగా బొక్కల గడ్డ ప్రాంతానికి చెందిన టూవీలరిస్ట్ వున్నపు రామ్ చరణ్ సాయి (22) సైతం అక్కడిక్కడే మరణించాడు. బైక్ వెనకాల ఉన్న చల్లా వీరబాబు, రాంబాబు లకు సైతం గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని శవాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ హాస్పిటల్కు తరలించి మృతుడు ఆటో డ్రైవర్ నరేష్ భార్య పల్లపు మాధవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఎం. రాజు తెలిపారు.



# రహదారుల గోతులు తక్షణమే పూర్చండి

**- బీజేపీ ఆధ్వర్యంలో రహదారి వద్ద నేతల ధర్నా**

బూర్గంపహాడ్ ఆగష్టు 13 (జనంసాక్షి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం పారిశ్రామిక వాడగా పేరున్న సారపాక - ఇరవెండి రహదారితో పాటు మసీద్ రోడ్, తాళ్లగొమ్మూరు కోయగూడెం మధ్య రహదారులు గుంతల మయంగా మారి ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని... ఈ గుంతల రహదారిని బాగు చేయించండి మహాప్రభో ఎ అంటూ బీఆర్ఎస్, బీజేపీ నాయకులు బుధవారం గుంతల రహదారి వద్ద ధర్నాకు దిగారు. సారపాక -ఇరవెండి రహదారి సారపాక పట్టణంలో ఎక్కడ చూసినా గుంతలు పడి వర్షపు నీళ్లు నిలిచి తటాకాలను తలపిస్తున్నా యని, సంబంధిత అధికారులు ఈ రహదారికి మరమ్మతులు చేయకుండా తాత్సారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇటీవల కాలంలో అధికార పార్టీకి చెందిన నాయకులు గుంతలు పడిన బీటీ రోడ్డుకు మట్టితో నింపి వదిలేశారని, వర్షాకాలంలో ఈ రహదారి ఎక్కడ చూసినా గుంతలు పడి వాహనదారులు, ప్రజలు ప్రయాణించే పరిస్థితి లేకుండా పోయిందని ఆరోపించారు. చెంతనే ఐటీసీ కర్మాగారం ఉన్నా సారపాక దత్తత గ్రామాన్ని కాదని సీఎస్ఆర్ నిధులను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని, ప్రజాసమస్యలు ఎక్కడివక్కడే తిష్ట వేశాయని, ఈ సమస్యపై ఎమ్మెల్యే సైతం స్పందించడంలేదని ఆరోపించారు. సారపాక-ఇరవెండి రహదారి మాత్రమే కాకుండా సారపాక మసీద్ రోడ్డు సైతం పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వాహనాలు కూడా వెళ్లలేని స్థితిలో రహదారి దారుణంగా మారిందని, కొన్ని సంవత్సరాల క్రితం ఈ రహదారి గుండా తాళ్ళగొమ్మూరును కలుపుతూ ఇరవెండి రహదారికి ఈ దారి అనుసంధానంగా ఉందని ఈ రోడ్ కు కూడా తక్షణమే మరమ్మతులు చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బెజ్జంకి కనకాచారి, చట్టు ఆంజనేయులు, సూదిపాక ఈశ్వర్, దాసరి మోహనరావు, యువజన నాయకులు చల్లకోటి పూర్ణ, సోము లక్ష్మిచైతన్యరెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు ఏనుగుల వెంకటరెడ్డి, జిల్లా నాయకులు చుక్కపల్లి బాలాజీ, కేసగాని శ్రీనివాస్ గౌడ్, దుప్పటి సురేష్, కారం సాయికిరణ్, కోడెబోయిన రవిపటేల్, రావులపల్లి సాయి, ఆంగోత్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాన్ని సందర్శించిన జిసిసి చైర్మన్..

భద్రాచలం ఆగష్టు 13 (జనంసాక్షి)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- భద్రాచలం పట్టణంలో గిరిజన గురుకుల బాలికల (సి ఓ ఈ) కళాశాలను బుధవారం ఉదయం తెలంగాణ రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కోట్నాక తిరుపతి సందర్శించారు. తొలుత భోజనశాలకు వెళ్లి వండిన ఆహార పదార్థాలను పరిశీలించారు. విద్యార్థినిలతో కలిసి అల్పాహారం తీసుకొని విద్యార్థులతో మాట్లాడారు. వంటశాలను, స్టాక్ రూములను పరిశీలించి వంట సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం సి ఓ ఈ విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. భోజనంలో, విద్యాపరంగా వారికి ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ తో పలు సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తుందని, గతంలో కంటే మెరుగైన విద్యను అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తిస్థాయిలో పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. గతంలో విద్యా సంవత్సరం ప్రారంభం తర్వాత చాలా ఆలస్యంగా పుస్తకాలు, దుస్తులు వచ్చేవని ఇప్పుడు పాఠశాల మొదటి రోజే అవన్నీ విద్యార్థులకు అందించడం చాలా సంతోషకరమన్నారు. గతంలో మెస్ చార్జీలకంటే సుమారు నలభై శాతం అదనంగా చెల్లించడం వలన పిల్లలకు నాణ్యమైన, ఆరోగ్యకరమైన భోజనం అందించేందుకు వీలు ఉంటుందని అందుకు కళాశాల ప్రిన్సిపల్, వార్డెన్ లు పూర్తిస్థాయిలో పిల్లలకు భోజనం అందించేందుకు తగు చొరవ తీసుకోవాలన్నారు. వర్షాకాలం సీజన్ ప్రారంభం అయినందున పిల్లల హాస్టల్ కిటికీలకు తప్పనిసరిగా మెస్ లు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల పూర్తిస్థాయిలో ఆరోగ్య సిబ్బంది అవగాహనతో పనిచేయాలని, మందులన్నీ సక్రమంగా అందుబాటులో ఉంచుకోవాలని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని విద్యార్థులు మంచిగా చదువుకొని భవిష్యత్తులో మరెన్నో శిఖరాలు అధిరోహించి, చదువుకున్న కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని, ఉన్నత స్థానాలలో నిలవాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థినిలు పలు సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చారని వీటిలో కొంతమంది లెక్చరర్లు లేకపోవడం వలన సబ్జెక్టులు కోల్పోతున్నామని చెప్పారని దానికి సంబంధిత అధికారులతో మాట్లాడి సబ్జెక్టు అధ్యాపకులను నియమించేందుకు తగు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిసిసి డివిజనల్ మేనేజర్ సమ్మయ్య, భద్రాచలం డిపో మేనేజర్ జయరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తెల్లం నరేష్, మానవ హక్కుల పరిరక్షణ సంస్థ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పూనెం ప్రదీప్ కుమార్, కాటిబోయిన సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..

## ❑ సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

**బూర్గంపహాడ్ ఆగష్టు 13 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండలంలో పర్యటించిన ఆయన మండల పరిధిలోని కృష్ణసాగర్ పంచాయతీ కృష్ణసాగర్ ఎస్సీ, ఎస్టీ కాలనీ, బత్తులనగర్, ముసలి మడుగు పంచాయతీలో చెరువుసింగారం, సందెల్ల రామాపురం గ్రామాల్లో రూ. 22.5 లక్షలతో నిర్మించిన ఆరు సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తుందని, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతర్గతంగా ఉన్న రహదారులను సీసీ రోడ్లుగా మార్చి ప్రజల మౌలిక సదుపాయాలు కల్పించేలా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అనంతరం కృష్ణసాగర్ పాఠశాలలో విద్యార్థులకు నోటు



పుస్తకాలు, యువతకు క్రికెట్ కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జమలా రెడ్డి, పంచాయతీ రాజ్ డీఈ పొదెం వెంకటేశ్వర్లు, మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, లక్ష్మీపురం మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ జడ్పీటీసీ బట్టా విజయ్ గాంధీ, జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్, భజన ప్రసాద్, బాదం రమేష్ రెడ్డి, కైపు శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి, నియోజకవర్గ నాయకులు చల్లా వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల అమలు తీరుపై సమీక్ష



**టేకులపల్లి, ఆగస్టు 13 జనంసాక్షి):**
టేకులపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వ పథకాల అమలు తీరుపై ఎంపీడీవో మల్లీశ్వరి బుధవారం సమావేశం ఏర్పాటు చేసి సమీక్షించారు. మండలంలో పనిచేస్తున్న 36 గ్రామ పంచాయతీల కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో ప్రభుత్వ పథకాల అమలు, నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పథకాలను పకడ్బందీగా నిర్వహించాలని, ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్లు, వన మహోత్సవం, గ్రామాల్లో పారిశుధ్య పనులు నిర్వహణపై ప్రత్యేకంగా సమీక్షించారు. ఈ సమావేశంలో మండల పంచాయతీ అధికారి జక్కుల గణేష్ గాంధీ, అదనపు కార్యక్రమ అధికారి కాలంగి శ్రీనివాస్, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ తిరుపతి, కార్యదర్శులు, సాంకేతిక, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.



# నరేంద్ర మోడీ ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం

**టేకులపల్లి, ఆగస్టు13(జనంసాక్షి):**
కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన కార్మిక రైతాంగ నల్ల చట్టాలకు నిరసనగా సంయుక్తా కిసాన్ మోర్చా( ఎస్ కె ఎం ) పిలుపుమేరకు బుధవారం టేకులపల్లిలో జేఏసీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టాలకు వ్యతిరేకంగా కేంద్రప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల ప్రధాన కార్యదర్శి కల్తీ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డి ప్రసాద్ (ఐ ఎఫ్ టి యు), ఈసం నరసింహారావు (వ్యవసాయ కార్మిక సంఘం),అయితా శ్రీరాములు ( రైతు సంఘం ) మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతాంగ వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి కార్పొరేట్ దారులకు ఊడిగం చేస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమెరికా విధించిన 50 శాతం టారిఫ్ విషయంలో నోరు మెదపకపోవడం బాధాకరమన్నారు. అమెరికా సామ్రాజ్యవాదం భారతదేశం పై కొనసాగిస్తున్న ఆంక్షలకు



వ్యతిరేకంగా భారతదేశ పౌరులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అమెరికా విధించిన 50 శాతం టారిపులకు నిరసనగా అమెరికా దిగుమతులను నిలుపుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతాంగ వ్యతిరేక చట్టాలను విరమించుకోకపోతే కిట్ ఇండియా తరహాలో కార్మికులు రైతులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే యం నాయకులు కల్తి వెంకటేశ్వర్లు, ఎట్టి నరసింహరావు, కుంజా రమేష్, కడుదుల వీరన్న, బోడా మంచా, శంకర్, ధరావత్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజం ఏర్పాటు చేసుకోవాలి

**మేళ్లచెరువు (జనంసాక్షి)**
మాదకద్రవ్యాల నిర్మూలనపై ఈరోజు జడ్పీహెచ్ఎస్ రేవూరు నందు ప్రధానోపాధ్యాయులు గశ ఎస్ కే ఫాతిమా అధ్యక్షతన మేళ్లచెరువు పోలీసు వారి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం చేపట్టినారు ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మాదకద్రవ్య రహిత సమాజ ఏర్పాటు దిశగా విద్యార్థులు పయనించాలని కోరారు దేశానికి యువత స్ఫూర్తిదాయకంగా ఉండాలని దేశ అభివృద్ధికి యువశక్తి ఆధారమని అలాంటి యువత మాదకద్రవ్యాల బారిన పడితే దేశం వెనుకబడుతుందని శక్తిని నింపుకున్న యువత దేశ ప్రగతికి వెన్నెముకగా నిలిచి ఆదర్శవంతమైన సమాజం ఏర్పాటు దిశగా సాగాలని కోరారు. ఎస్సై పరమేష్ మాట్లాడుతూ కొంతమంది అక్రమంగా డబ్బు సంపాదనకు అలవాటు పడి మత్తు పదార్థాలను సరఫరా చేస్తున్నారని యువతను భ్రష్టు పట్టిస్తున్నారని అలాంటి వారి పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని ఇలాంటివి మీ దృష్టికి వస్తే పోలీసులకు తెలియజేయండి అని డ్రగ్స్ రహిత సమాజం కోసం మాతో ఉద్యమించండి అని అన్నారు.

# విద్యార్థులతో మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ

**టేకులపల్లి, ఆగస్టు13(జనంసాక్షి):**
టేకులపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞను టేకులపల్లి ఎస్సై అలకుంట రాజేందర్ చేయించారు. బుధవారం జూనియర్ కళాశాలలో నిషేధిత మాదిగ ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. యువత భవిష్యత్తును నాశనం చేసే ఈ మత్తు పదార్థాల మాదకద్రవ్యాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కళాశాలలో ఎవరైనా ఆకతాయిలు మాదకద్రవ్యాలు సేవించిన, అనుమానం కలిగిన అధ్యాపకులకు, పోలీసులకు, పేరెంట్స్ కు సమాచారం అందించాలని విద్యార్థులకు తెలిపారు. ఈ మాదకద్రవ్యాల మహమ్మారి పై అలర్ట్‌గా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతోపాటు, అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



# తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ మహాసభను జయప్రదం చేయండి

**కల్లూరు ఆగస్టు 13(జనంసాక్షి)**
తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సత్తుపల్లి డివిజన్ మహాసభ ఈ నెల 18న కల్లూరు లో వ్యవసాయ మార్కెట్ యార్డ్ గోడౌన్ ఆవరణలో జరిగే మహాసభను జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ కోరారు. బుధవారం కల్లూరు లోని చింతలపూడి జగ్గయ్య భవనంలో దోమతోటి పుల్లయ్య అధ్యక్షతనజరిగిన వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశంలో జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘాన్ని అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య 1934 లో స్థాపించారు అన్నారు. ,ఆ సంఘం నేడు కోటి మంది సభ్యులతో దేశవ్యాప్తంగా విస్తరించి కష్టజీవుల పక్షాన నిరంతరం పోరాడుతున్నది అని తెలిపారు. ,దేశంలో నేటికీ 60 శాతం పైగా ప్రజలు వ్యవసాయ రంగం మీదఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. ఆరంగాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టే ఉద్దేశంతో పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. ఆ ఫలితంగా వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకు పోతున్నది, దానిపై ఆధారపడి జీవిస్తున్న ప్రజల జీవితాలు దుర్భరంగా మారుతున్నాయి ఈ స్థితి



నుండి బయట పడాలంటే వ్యవసాయరంగ పరిరక్షణ కోసం, గ్రామీణ ప్రజల జీవితాల మెరుగుదల కోసం జరుగుతున్న ఉద్యమాలు మరింత బలపడాలన్నారు. అటువంటి ఉద్యమాలు రూపకల్పనకు కల్లూరులో జరిగే డివిజన్ మహాసభలు దోహదపడతాయని అన్నారు. కష్టజీవుల హక్కులు ,చట్టాల రక్షణ కోసం, కనీస వేతనాలు, ఉపాధి ,విద్య, వైద్యం, ఇల్లు, ఇళ్ల స్థలాలు, సాగుభూమి సాధన కోసం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో డివిజన్ వ్యాప్తంగా అనేక పోరాటాలు చేస్తుందన్నారు. సత్తుపల్లి డివిజన్ వ్యాప్తంగా పోడు భూములు ఇళ్ల స్థలాలు ఉపాధి హామీ సామాజిక సమస్యలపై పోరాడుతుందన్నారు. ఇలాంటి ఉద్యమాలు సమీక్షించుకొని భవిష్యత్ కర్తవ్యాలను ఈ మహాసభలో రూపొందిస్తామన్నారు. సమాజంలో అట్టడుగున ఉన్న శ్రమజీవుల హక్కుల రక్షణ కోసం చేస్తున్న ఉద్యమాలను డివిజన్ మహాసభల జయప్రదానికి సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి తన్నీరు కృష్ణార్జునరావు , నాయకులు నాయుడు చందరరావు, రేస్ వెంకటేశ్వరరావు, రాజులపాటి కృష్ణారావు ,రాజులపాటి కృష్ణవేణి, బీరవెల్లి పెద్ద అంజి ,రావివెంకట సత్యం తదితరులు పాల్గొన్నారు.

# పేదల వైద్యానికి పెద్ద పీట వేస్తున్న మంత్రి తుమ్మల



**ఖమ్మం, (జనంసాక్షి):** ఖమ్మం నియోజకవర్గం లోని పేద ప్రజల వైద్యం పట్ల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని 42వ డివిజన్ కార్పొరేటర్ పాకాలపాటి విజయనిర్మల శేషగిరి అన్నారు. ఎక్కడా లేని విధంగా ఖమ్మం నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పెద్ద సంఖ్యలో మంజూరు చేస్తూ పేదల పక్షపాతిగా నిలుస్తున్నారని కొనియాడారు. ఖమ్మం నగరం లోని 42వ డివిజన్ నిజాంపేట్ లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కార్పొరేటర్ విజయనిర్మల శేషగిరి లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి ఆయా చెక్కులను వారికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ గౌస్ పాషా, కుమ్మరి నరేష్, షోకత్,నసీమ,పర్వీన్, విజయలక్ష్మి, అమల, మౌనిక,భూమిక తదితరులు పాల్గొన్నారు.



## మల్లు నందిని ఆధ్వర్యంలో

# కాంగ్రెస్‌లో చేరికలు

**మధిర, ఆగస్టు 13 జనంసాక్షి:** మధిర పట్టణంలోని మల్లు భట్టి విక్రమార్క క్యాంప్ ఆఫీసులో అమ్మా ఫౌండేషన్ చైర్మన్ డిప్యూటీ సీఎం మల్లు భట్టే విక్రమార్క సతీమణి మల్లు నందిని సమక్షంలో మధిర మండలం మహాదేవపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు నల్లపు ప్రసాద్ ఆధ్వర్యంలో మహదేవపురం గ్రామం నుంచి 15 కుటుంబాల వారు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. నల్ల పుపెద్ద పాపారావు నల్లపు కమలాకర్ నల్లపు నాగార్జున నల్లపు గోపి నల్లపు శ్రీనివాస పెరుమాళ్ళ వెంకటేశ్వర్లు కొత్తపల్లి నవీను రామాల మరియమ్మ నల్లపు కృష్ణ నల్లపు చిన్న పాపారావు నల్లపు గౌతమ్ నల్లపు కృష్ణ తదితరులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు మల్లు భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో బాటలు వేస్తున్న సమయంలో మేమంతా పార్టీకి సేవ చేయాలనే ఉద్దేశంతో అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేమిరెడ్డిశ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కిషోర్ మండల కాంగ్రెస్ నాయకులు పారుపల్లి విజయకుమార్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు నాయకులు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు ఏరియాలో మల్టీ డిపార్ట్మెంటల్ టీమ్స్ నిర్వహణ



**టేకులపల్లి, ఆగస్టు13(జనంసాక్షి):** ఇల్లందు ఏరియాలోని కె.ఓ.సి. (కోయగూడెం) ఉపరితల గని నందు మల్టీ డిపార్ట్మెంటల్ టీమ్స్ అనే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ వి.కృష్ణయ్య హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లందు ఏరియాలోని ఉద్యోగులం దరికీ సింగరేణి సంస్థ యొక్క ఉత్పత్తి, ఉత్పాదకత సింగరేణిలో వాడుకలో ఉన్న మిషనరీ యొక్క పనితీరు ఉత్పత్తి వ్యయం ఇల్లందు ఏరియాలో కంపెనీ భవిష్యత్తు ప్రణాళికలు కార్మికులకు సంస్థ అందించిన సంక్షేమ కార్యక్రమాలు వచ్చే ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి కార్యచరణ ప్రణాళిక రూపొందించ డం పై మల్టీ డిపార్ట్మెంటల్ టీమ్స్ నందు తెలిపారు. యంత్రాల పని గంటలు పెంచాలని,సంస్థ పై వినియోగదారుడు పెట్టుకున్న నమ్మకాని వమ్ము చేయకుండా నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి అందించాలని, ఎటువంటి ప్రమాదాలు లేకుండా సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని తెలిపారు. తదుపరి ఉద్యోగుల నుండి ఈ కార్యక్రమానికి సంభందించిన సలహాలు సూచనలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టుజి.యం. రామస్వామి, కె.ఓ.సీ పి. ఓ.గోవింద రావు,ఏరియా ఇంజనీర్ ఆర్వీ నరసింహరాజు,ఏజియం ఐ ఈ డి గిరిధర్ రావు, డీజియం పర్సనల్ అజ్మీర తుకారాం, సీనియర్ అకౌంట్ మురళి,గని మేనేజర్ శ్రీనివాస్, ప్రాజెక్ట్ ఇంజనీర్ శివశంకర్,అధికారుల సంఘం నుండి బి నాగేశ్వర్ రావు, గుర్తింపు సంఘం నుండి కే వెంకటేశ్వర్లు,ప్రాతినిధ్యసంఘం నుండి రామకృష్ణ, సంక్షేమ అధికారులు, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్‌టిఎఫ్ఐ ఆవిర్భావ రజతోత్సవ వేడుకలు



**మధిర, ఆగస్టు 13 జనంసాక్షి:** దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ ఉద్యమాన్ని నిర్మించి విద్యారంగ అభివృద్ధికి పాటు పడుతున్న ఎస్‌టిఎఫ్ఐ ఆవిర్భవించి నేటికి 25 వసంతాలు పూర్తయి 26వ వసంతం లోకి అడుగుడుతున్న సందర్భంగా ప్రాంతీయ కార్యాలయం మధిర నందు బుధ వారం సంఘ పతాకాన్ని సీనియర్ టీఎస్ యుటిఎఫ్ నాయకులు ఎం శ్రీరాములు ఎగురవేశారు. టీఎస్ యుటిఎఫ్ మధిర మండల అధ్యక్షులు బండారు నాగరాజు అధ్యక్షతన ఎస్ టి ఎఫ్ ఐ స్కూల్ టీచర్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆవిర్భావ రజితోత్సవాల వేడుకలు ప్రాంతీయ కార్యాలయం మధిర నందు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి, ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ ఏ వినోద రావు, మండల ప్రధాన కార్యదర్శి ఈ వీరయ్యలు మాట్లాడుతూ... ఈనెల 8 9 10 తేదీలలో కలకత్తా కేంద్రంగా ఎస్ టి ఎఫ్ ఐ జాతీయ మహాసభలు, రజితోత్సవ వేడుకలు జరిగాయని ఈ సమావేశాల్లో కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేయాలని, నూతన విద్యా విధానం NEP2020ని రద్దు చేయాలని ప్రత్యామ్నాయ విద్యా విధానాన్ని రూపొందించాలని, ఆదాయపన్ను పరిమితిని సవరించాలని, ప్రాథమిక పాఠశాల ల ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని తీర్మానించామన్నారు. ఈ రజితోత్సవ మహాసభల్లో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి ఎస్‌టిఎఫ్ఐజాతీయ ప్రధాన కార్యదర్శి గా, సి హెచ్ దుర్గా భవానీ ఎస్‌టిఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారని తెలిపారు. ఎస్‌టిఎఫ్ఐ రజతోత్సవ ఆవిర్భావ వేడుకల్లో ఎస్‌టిఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు కాజా సునీత, ట్రెజరర్ బి. చెన్నయ్య, సీనియర్ నాయకులు మహమ్మద్ రఫీ, కొలగాని శ్రీనివాసరావు, ధనిశెట్టి భాస్కరరావు, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ మల్ల రాజు, మధిర మండల కార్యదర్శులు షేక్ లాల్ అహ్మద్, కంచిపోగు ఆదాము, ఊట్ల కొండలరావు. లంకా నాగేశ్వరరావు, కూరపాటి రమేష్, బొబ్బిళ్ళపాటి రమేష్, డి మహేంద్ర కుమార్, నిమ్మగడ్డ గోపీచంద్మహిళా కార్యదర్శులు జిబిఎంఎస్ రాణి ,డి కవిత, ఉపాధ్యాయులు టి స్వాతి, షేక్ హసీనా బేగం, నాయుడు భవాని, వై చిన్ని, మేడేపల్లి శ్రీనివాసరావు, షేక్ చాంద్ పాషా, మాగునూరి విజయకుమార్, స్వర్గం శ్రీనివాసరావు, ఎస్వి స్వామి, బొందిలి చైతన్య , పోతినేని రాజేష్ , అన్సారి, రుద్రపంక్తి సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

# డ్రైనేజీ ఉన్న లాభం లేకపోయే

## చిన్నపాటి వర్షానికి జూలూరుపాడు రోడ్డుపై నిలుస్తున్న నీరు



**చంద్రుగొండ, ఆగస్టు 13( జనంసాక్షి):** సుమారు మూడు కోట్ల రూపాయల విచ్చించి చంద్రుడు నుంచి జూలూరుపాడు పోయే రోడ్డు ముత్యాలమ్మ తల్లి వాగు వరకు డ్రైనేజీ నిర్మాణం చేపట్టారు. అక్కడక్కడ కొంతమంది కోర్టు స్టే తెచ్చుకోవడంతో అక్కడ పనులు ఆగిపోయాయి. చంద్రుగొండ ప్రధాన సెంటర్ నుంచి రావి చెట్టు వరకు డ్రైనేజీ నిర్మాణం ఒకపక్క సజావుగానే సాగిందని చెప్పవచ్చు. చిన్నపాటి వర్షం పడినప్పుడు రోడ్డుపై నిలిచిపోయిన నీటిని డ్రైనేజీలోకి వెళ్లే విధంగా ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో నిలిచిన నీటితో రాకపోకలు సాగిస్తున్న పాదచారులు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. డ్రైనేజీ పూర్తయిన చోట డ్రైనేజీ పక్కనే ఉన్న మట్టిని రోడ్డుకి సమాంతరంగా తొలగించితే రోడ్డుపైన ఉన్న నీరు డ్రైనేజీలోకి వెళ్ళటానికి అవకాశం ఉంటుంది. ఈ విషయంలో ఆర్ అండ్ బి అధికారులు దృష్టి సారించి వెంటనే రోడ్డుపై నీరు నిలిచే ప్రాంతాల్లో వాటిని డ్రైనేజీలు కి వెళ్లే విధంగా మరోచాలని మండల కేంద్ర వాసులు కోరుతున్నారు.

# కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న వ్యతిరేక విధానాల తిప్పి కొట్టాలి

## వామపక్షాల ఆధ్వర్యంలో ప్రధాని దిష్టిబొమ్మ దగ్ధం



**మిర్యాలగూడ ,ఆగస్టు 13 (జనంసాక్షి)**
కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్ జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, ఆల్ ఇండియా కిసాన్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా నాయకులు జిల్లా కనకయ్య లు పిలుపునిచ్చారు. వామపక్షాల ఆధ్వర్యంలో బుధవారం కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమెరికా విధించిన 25%, 50% సుంకాలను వ్యతిరేకించాలనీ, వ్యవసాయ మార్కెటింగ్‌పై జాతీయ విధాన చట్రం, కొత్త జాతీయ సహకార విధానాన్ని రద్దు చేయాలన్నారు అన్ని పంటలకు కనీస మద్దతు ధర సీ2ం50% ఫార్ములాపై నిర్ణయించాకానీ, కొనుగోలుకు హామీ ఇవ్వడానికి ఒక చట్టాన్ని రూపొందించాలన్నారు. రైతులకు సమగ్ర రుణ మాఫీ చట్టం చేయాలన్నారు. మైక్రోఫైనాన్స్ కంపెనీలు చేస్తున్న వేధింపులను ఆపాలని, విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించడం, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును నిషేధించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న విద్యుత్ బిల్లులను మాఫీ చేస్తూనే, గ్రామీణ ప్రాంతాలకు 300 యూనిట్ల ఉచిత విద్యుత్, గ్రామీణ ప్రాంతాలకు రోజుకు 24 గంటల విద్యుత్ అందించాలన్నారు.
2013 భూసేకరణ చట్టం అమలు చేయాలని, నెలకు రూ. 10 వేలుగా అన్ని ప్రభుత్వ పెన్షన్‌లను చేయాలన్నారు. పెన్షన్ (వృద్ధాప్యం, వితంతువు, వికలాంగులు)ను ఒక చట్టం చేయడం ద్వారా ప్రాథమిక హక్కుగా చేయాలన్నారు. అటవీ హక్కుల చట్టం 2006ను అమలు చేయాలి. గిరిజనులు, ఇతర అటవీ నివాసుల నిర్వాసితులను ఆపాలన్నారు. అధిక వర్షం, నీటి ఎద్దడి కారణంగా ఖరీఫ్ పంటల నష్టాన్ని వెంటనే సర్వే చేసి రైతులకు సరైన పరిహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వామపక్షాల నాయకులు రవి నాయక్, గోవింద్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పిల్లుట్ల సైదులు, ఊర్మిళ, వెంకట్ రెడ్డి, జిల్లంలా శ్రీనివాస్ రెడ్డి, వస్కుల సైదమ్మ, కాశి, చిరుమల బిక్షం, వాడపల్లి రమేష్, మాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# భారత సైన్యంలో యాదవ రెజిమెంట్ ను ఏర్పాటు చేయాలి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
భారత సైన్యంలో దేశ రక్షణ దృష్ట్యా యాదవ అహీర్ రెజిమెంట్ ను ఏర్పాటు చేయాలని మాజీ రాజ్యసభ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, శ్రీకృష్ణ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ అన్నారు. భారత సైన్యంలో యాదవ రెజిమెంట్ ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో పట్టణంలోని పలు వీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పట్టణంలోని ఎంజీ రోడ్డులోని మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహానికి పూలమాలవేసి మాట్లాడారు. 1962లో భారత్ చైనాకు జరిగిన యుద్ధంలో 124 మందిలో సింహ భాగం 114 మంది యాదవ సైనికులు వీరమరణం పొందారని, వారి ప్రాణత్యాగం చిరస్మరణీయమని తెలిపారు. రెజంగ్లా రాజ్ కలశ యాత్ర ఈ ఏడాది ఏప్రిల్ 24న బీహార్ రాష్ట్రంలో ప్రారంభమైందని, నవంబర్ 18న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ముగుస్తుందని చెప్పారు. 1998వ సంవత్సరంలో భారత్ పాకిస్థాన్ మధ్య జరిగిన కార్గిల్ యుద్ధంలో 19 బుల్లెట్లు తగిలినా మహేంద్ర యాదవ్ మృత్యుంజయుడిగా నిలిచిన సందర్భంగా ఆయన ధైర్యం సాహసానికి పరమవీర చక్ర అవార్డును పొందడం యావత్ యాదవ జాతి గొప్పతనానికి ప్రతీక అని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి లోడంగి గోవర్ధన్, జిల్లా అధ్యక్షులు మర్యాద సైదులు యాదవ్, పిసిసి ఓబీసీ విభాగం రాష్ట్ర వైస్ చైర్మన్ తండు శ్రీనివాస్ యాదవ్, దురాజ్ పల్లి పెద్దగట్టు చైర్మన్ పోలేబోయిన నరసయ్య యాదవ్, మాజీ ఛైర్మన్లు కోడి సైదులు యాదవ్, మద్ది శ్రీనివాస్ యాదవ్, తెలుగుదేశం రాష్ట్ర పరిశీలకులు బయ్య నారాయణ యాదవ్, సీనియర్ జర్నలిస్ట్ వజ్జె వీరయ్య యాదవ్, మట్టిపల్లి సైదులు యాదవ్, తగుళ్ల జనార్ధన్ యాదవ్, కోడి శివ, అన్నమయ్య రాము, కుర్ర నర్సయ్య, బయ్య దయాకర్, మాజీ సైనికులు జక్కుల శ్రీనివాస్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా ప్రజా పరిషత్ ముఖ్యకార్యనిర్వహణాధికారి, బి. శ్రీనివాస రావు



**వేములపల్లి ఆగస్టు 13 ( జనంసాక్షి):**
ఏడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదమున్నందున పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి అంటూ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని నల్లగొండ జిల్లా ప్రజా పరిషత్ ముఖ్యకార్యనిర్వహణాధికారి,, వేముల పల్లి మండల ప్రత్యేక అధికారి, బి.శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోనిమండల ప్రజాపరిషత్ కార్యాలయము, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం, తెలంగాణ ఆదర్శ పాఠశాల, జూనియర్ కాలేజి, భవిత సెంటర్ తో పాటు మండల విద్యా వనరులకేంద్రం కార్యాలయాలను ఆయన సందర్శించారు . భారి వర్షాల కారణంగా గ్రామాలలో శానిటేషన్ నిర్వహణ, వర్షపు నీటి వరదల వలన ప్రజలకు అసౌకర్యం కలగకుండా తీసుకోవాల్సిన చర్యల పై పలు సూచనలు చేసి అధికారులను అప్రమత్తంగా ఉండాలని ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి దండ జితేందర్ రెడ్డి, మండల వైద్యాధికారి, డా.. సుచరిత , మండల విద్యాధికారి, లక్ష్మణ్ నాయక్, తో పాటు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలోచనల పట్ల విద్యార్థులు స్వీయ నియంత్రణ కలిగి ఉండాలి

- చెడు ఆలోచనలకు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి
- ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకోవాలి
- మాదకద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థులు భాగం కావాలి
- సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
నషా ముక్త్ భారత్ అభియాన్, మాదకద్రవ్యాల రహిత భారతదేశ నిర్మాణం కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట పట్టణంలో గల జయ పాఠశాల నందు బుధవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ విద్యార్థులచేడ్రగ్స్ నిర్మూలనలో భాగస్వామ్యం అవుతామని, దృఢమైన సమాజ నిర్మాణం లో భాగస్వామ్యం అవుతామని, చెడు అలవాట్లకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. మన ఆలోచనలను, అలవాట్లను నియంత్రణలో ఉంచుకోవాలని, విద్యార్థులు స్వీయ నియంత్రణ కలిగి ఉండాలని అన్నారు. మాదకద్రవ్యాల రహిత సమాజంగా తీర్చిదిద్దడంలో విద్యార్థులు, పౌరులు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని తెలిపారు. పోలీసు ప్రజా భరోసా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్యపరుస్తున్నామని అన్నారు. యువత జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడానికి కష్టపడి చదవాలని, తల్లిదండ్రులు గురువుల మాటలు వింటూ వారి బాటలో పయనిస్తూ వారి ఆశయ సాధన కోసం యువత కృషి చేయాలని అన్నారు. ప్రముఖ ఆర్థికవేత్త అమర్త్యసేన్ చెప్పినట్లుగా దేశ భవిష్యత్తు యువత మీద ఆధారపడి ఉందన్నారు. అలాంటి యువత డ్రగ్స్ మత్తులో భవిష్యత్తు కోల్పోతున్నారని అన్నారు. డ్రగ్స్ మత్తులో యువశక్తి నిర్వీర్యం అవుతందని పేర్కొన్నారు. దేశ ప్రగతికి యువత పునాదని అన్నారు. యువత కష్టపడి చదవాలని తల్లిదండ్రుల ఆశయ సాధన కోసం కృషి చేయాలని, చెడు మార్గంలో పయనించవద్దని కోరారు. డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ కు బానిసలు కావద్దని, ఎవరైనా చెడు మార్గంలో వెళుతున్నప్పుడు తల్లిదండ్రులు దండిస్తారని, వారి మాటల విని చెడు స్నేహాలను వదులుకోవాలని అన్నారు. యువత కష్టాలను ఎదుర్కొని విజయాలు సాధించడానికి కృషి చేయాలని అన్నారు. ప్రముఖ శాస్త్రవేత్త అబ్దుల్ కలాం ఏపీజే అబ్దుల్ కలాం జీవితం సాధించిన విజయాల గురించి వివరించి విద్యార్థులను మోటివేట్ చేశారు. జీవితంలో ఒక ఉన్నత లక్ష్యాలు పెట్టుకొని వాటి సాధన కోసం నిరంతరం కృషి చేయాలని అన్నారు. మనం ఏదైనా సాధించాలంటే ముందుగా ప్రణాళిక సిద్ధం చేసుకుని క్రమశిక్షణతో కష్టపడాలని, నీకు నీవే యుద్ధానికి తయారు కావాలని, మీ అందరిని మంచి పౌరులుగా చూడాలన్నది తమ ఆశ ఆకాంక్ష అని అన్నారు. విద్యాబుద్ధులు నేర్పి ఉన్నతమైన పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత గురువులది అయితే, సమాజంలో నేర ప్రవృత్తి కలిగిన వారిని సత్ప్రవర్తన కలిగిన పౌరులుగా మార్చడం పోలీసుల విధి అన్నారు. మాదకద్రవ్యాల ప్రభావం, సోషల్ మీడియా ప్రభావం, రోడ్డు ప్రమాదాలు ఇలా సామాజిక అంశాలపై పోలీసు కళాబృందం పాటలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు ఏడుకొండలు, శివతేజ, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ హరిబాబు, పాఠశాల యజమాన్యం, ప్రిన్సిపాల్ ఉపేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



# దారుణ స్థితిలో పోచంపల్లి ప్రభుత్వ హాస్పిటల్

**వర్షాకాలమొస్తే చుట్టూ నీళ్లు, కూలిపోయేలా గోడలు - ప్రగతిశీల యువజన సంఘం పట్టణ కార్యదర్శి పగడాల శివ**

**భూదాన్ పోచంపల్లి, ఆగష్టు 13 (జనంసాక్షి):** ఉన్న రోగం కోసం వెళ్తే కొత్త రోగం వచ్చిన చందంగా పోచంపల్లి ప్రభుత్వ ఆసుపత్రి తయారయ్యిందని, వర్షపు నీళ్లకు దోమలు, ఈగల వల్ల రోగులు, సిబ్బంది ఇబ్బంది పడుతున్నారని ప్రగతిశీల యువజన సంఘం పట్టణ కార్యదర్శి పగడాల శివ అన్నారు. బుధవారం భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రగతిశీల యువజన సంఘం (పి.వై.ఎల్) ఆధ్వర్యంలో హాస్పిటల్ ను సందర్శించి, సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం శివ మాట్లాడుతూ ప్రజలకు వైద్య సహాయం అందించాల్సిన ఆసుపత్రి సమస్యల నిలయంగా మారి రోగులు, వైద్యులు, సిబ్బంది ఇబ్బంది పడుతున్నారని, ముఖ్యంగా వర్షాకాలమొస్తే ఆసుపత్రి ప్రాంగణం అంతా నీరు నిలిచిపోతుందని, దీని వల్ల ఈగలు, దోమలు వచ్చి కొత్త రోగాలకు కారణ మవుతుందని, హాస్పిటల్ స్లాబు పెచ్చులు ఊడిపడుతున్నాయని, ప్రహరీ గోడ చుట్టూ నీరు నిలవడం వల్ల గోడ దెబ్బతిని కూలిపోయే స్థితికి వచ్చిందని, మరోవైపు నైట్ వాచ్ మెన్ లేకపోవడం వల్ల బయటి వ్యక్తులు హాస్పిటల్ ప్రాంగణంలోకి వచ్చి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, పేదలు ప్రైవేటు హాస్పిటల్లకు వెళ్లలేని వారు వైద్యం కోసం వస్తే ఇన్ని సమస్యలతో వారికి సరైన వైద్యం అందడం లేదని, ప్రభుత్వం ఇప్పటికైనా ప్రభుత్వ హాస్పిటల్ల మీద శ్రద్ధ పెట్టాలని, వర్షం నీరు నిలవకుండా సరైన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని, బిల్డింగుకు కావాల్సిన మరమ్మత్తులు చేయాలని, నైట్ వాచ్ మెన్ ని ఏర్పాటు చేయాలని, అన్ని రకాల మందులు,



టెస్టులు అందుబాటులో ఉంచాలని లేని పక్షంలో ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు పోతగల నరసింహ, పగడాల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# సేర్ప్ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు

## మాడ్గులపల్లి ఏపీఎం మధుసూదన్




**మాడ్గులపల్లి ఆగష్టు 13 (జనంసాక్షి):** జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ నల్లగొండ అధికారి ఆదేశాల మేరకు ఈనెల 30 లోగా మాడ్గులపల్లి మండలంలోని 28 గ్రామ పంచాయతీల లో అర్హులైన ప్రతి ఒక్కరినిస్వయం సహాయక సంఘాల లో చేర్పించేందుకు శ్రీకారంచుట్టాలని మాడ్గులపల్లి ఏపిఎం మధుసూదన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల మహిళా సమైక్య కార్యాలయంలో ఐకెపి, సేర్ప్ సంస్థ ఆధ్వర్యంలో వి.ఓ.ఎలు,సంఘబంధాల అధ్యక్ష -కార్యదర్శులు కోశాధికారులతో నిర్వహించిన ఒక రోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామాలలో 60 ఏళ్లు దాటిన మహిళలందరితో (ఎల్డర్) వృద్ధాప్య సంఘాలు ఏర్పాటు చేయలన్నారు అదేవిధంగా 16 నుండి 18 ఏళ్ల యుక్త వయసు కలిగిన బాలికలతో కిషోర్ బాలికల సంఘాలను, అర్హులైన దివ్యాంగులను గుర్తించి పురుషులు, మహిళలు ఐదుగురు సభ్యులతో దివ్యాంగుల సంఘాలను ఏర్పాటు చేయలన్నారు. నూతన సంఘాలను ఏర్పాటు చేయడం ద్వారా స్వయం సహాయక సంఘాలలో చేరిన సభ్యులందరికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు ఆరోగ్య, సామాజిక, కార్యక్రమాలను సెర్ప్ సంస్థ ద్వారా ప్రభుత్వం నిర్వహించడం జరుగుతుందన్నారు. సెర్ప్ సిబ్బంది, మండల గ్రామ సంఘాల బాధ్యులు ప్రత్యేక దృష్టిపెట్టి ఈనెల 30 వరకు అర్హులైన సభ్యులను గుర్తించి వృద్ధాప్య, కిషోర్ బాలికలు, దివ్యాంగుల సంఘాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి సూచన మేరకు మండల స్థాయి కార్యచరణ ప్రణాళికను సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు మండల సమైక్య ప్రతినిధులతో పాటు వి.ఓ.లు,ఓబిలు,వి.ఓ.ఎలు,తదితరులు పాల్గొన్నారు.

# మోడీ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త నిరసనలు

**క్విట్ ఇండియా స్ఫూర్తితో కార్పొరేట్ సంస్థల లూటీ నుండి దేశాన్ని, వ్యవసాయ రంగాన్ని, కార్మిక చట్టాలను కాపాడుకుందాం**

**సిఐటియు,రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల పిలుపు కొండమడుగు నరసింహ**



**భువనగిరి, ఆగష్టు 13(జనం సాక్షి)** నాడు ఈస్ట్ ఇండియా కంపెనీ దేశ సంపదను దోసుకుతింటే నేడు మన ఇండియాలోని కార్పొరేట్ కంపెనీలు దేశ సంపదను దోసుకతింటున్నాయని ఈ దోపిడికి వ్యతిరేకంగా వ్యవసాయ రంగాన్ని , కార్మిక చట్టాలను కాపాడుకునేందుకు ఐక్యంగా ఉద్యమాలు నిర్వహిద్దామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ, సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరు మల్లేశం, తెలంగాణ రైస్ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి పిలుపునిచ్చారు. మోడీ విధానాలకు వ్యతిరేకంగా నాటి క్విట్ ఇండియా స్ఫూర్తితో క్విట్ కార్పోరేటును వ్యతిరేకిస్తూ దేశవ్యాప్త నిరసనలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ అమెరికా టారిఫ్ లతో బెదిరించి మన వ్యవసాయ రంగాన్ని నాశనం చేయడం కోసం సిద్ధమయ్యారని విమర్శించారు. నాడు ఈస్ట్ ఇండియా కంపెనీ నేడు అమెరికా టారిఫ్ ల లక్ష్యం ఒక్కటే మన సంపద, మన వనరులను దోసుకోవటం, ఆక్రమించుకోవటమే అని అన్నారు. మన దేశ కార్పొరేట్లు, కంపెనీలు మన సంపదను మోడీ ప్రభుత్వం అండతో కొల్లగొడుతున్నవని విమర్శించారు. ఇప్పుడు వారి కండ్లు వ్యవసాయం మీద పడ్డవని ఆగ్రో బిజినెస్ పేరుతో భూములు, వ్యవసాయ ఉత్పత్తులను, మైనింగ్ లను, ప్రాజెక్టులను, అడవులను, చివరికి మనం పీల్చే గాలిని కూడా స్వాదినం చేసుకుంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు. మన వ్యవసాయం అంటే 70 లక్షల కోట్ల రూపాయల జీడిపి అని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గద్దం వెంకటేష్ , సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ , రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి వనం రాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఈర్ల రాహుల్, ఐద్వా భువనగిరి మండల కార్యదర్శి కొండమడుగు నాగమణి ప్రజాసంఘాల నాయకులు యండి. బాబు, పూదరి రామచందర్, ఆడెపు వెంకటేష్, రవి, పొట్ట సునీత తదితరులు పాల్గొన్నారు.

# బ్యూటీషియన్.. కంప్యూటర్ కోర్సుల నందు ఉచిత శిక్షణ

**నిరుద్యోగ యువత సద్వినియోగ చేసుకోవాలి**

**గండూరి పావని కృపాకర్**

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** మైత్రి సాధన ఫౌండేషన్, సూర్యాపేట మున్సిపాలిటీ 45వ వార్డు మాజీ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణంలోని నిరుద్యోగ యువతకు బ్యూటీషియన్, కంప్యూటర్ కోర్సుల నందు ఉచిత శిక్షణను అందించనున్నట్లు మాజీ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15వ తేదీ నుండి విద్యానగర్ లో గల డాక్టర్ రామ్మూర్తి హాస్పిటల్ సమీపంలో బ్యూటీషియన్, కంప్యూటర్ కోర్సుల నందు 90 రోజుల పాటు ఉచిత శిక్షణ, భోజనం, వసతి సదుపాయంతో అందిస్తామన్నారు. ఈ అవకాశాన్ని పట్టణంలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కోర్సుల నందు శిక్షణను పొందేందుకు ఆసక్తి గల అభ్యర్థులు సెల్ నెంబర్ 7995531266లో సంప్రదించాలని తెలిపారు.

## మోపూరి లింగారెడ్డికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు గాలి కొండలు గౌడ్



**గుర్రంపోడు:ఆగష్టు 13(జనంసాక్షి)** గుర్రంపోడు మండల కేంద్రానికి చెందిన మోపూరి లింగారెడ్డి మంగళవారం రాత్రి హఠాత్తుగా మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న గుర్రంపోడు మండల కాంగ్రెస్ నాయకులు గాలి కొండలు గౌడ్ బుధవారం మండల కేంద్రంలోని మోపూరి లింగారెడ్డి నివాసానికి వెళ్లి లింగారెడ్డి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మోపూరి యాదగిరి రెడ్డి ముసలరెడ్డి,రావుల శ్రీనివాస్ గౌడ్,సందీప్ రెడ్డి,నర్సిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శెట్టిపాలెం ,భీమారం- సూర్యా పేట రోడ్డు పనులు పూర్తి చేయాలి

**గుంతల మాయమైన రోడ్డు పై వరినాట్లువేసిమహిళలనిరసన**



**వేములపల్లి, ఆగష్టు 13 (జనంసాక్షి):** శెట్టిపాలెం ,భీమారం – సూర్యా పేట రోడ్డు విస్తరణ పనులు చేపట్టి 15 ఏళ్ళు గడిచినపటికీ నేటి వరకు మరమత్తు పనులుపూర్తి చేయకపోవడంతో ఈ రహదారిపై వెళ్లే ప్రయాణికులు ప్రజలు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారని వేములపల్లి తాజా మాజీ వైస్ ఎంపీపీ పాదూరు గోవర్ధన– శశిధర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని మొల్కపట్నం సమీపంలోని గుంతల మాయమైన భీమారం– సూర్యా పేట రోడ్డు పై మహిళలతో కలిసి వరినాట్లువేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోడ్డు విస్తరణల పనులు చేపట్టి 15 ఏళ్ళ గడిచి పోయినప్పటికీ ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో పనులు చేయకపోవడం వల్ల ప్రయాణికులు మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గుంతల మాయమైన రోడ్డుతో అనేక ప్రమాదాలు జరిగి ఎంతోమంది కాళ్లు చేతులు విరిగివికలాంగులుఅయ్యారన్నారు. రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకుండే నాథుడే కరువాయాడన్నారు. పాలకులు ప్రభుత్వాలు మారినప్పటికీ శెట్టిపాలెం భీమారం సూర్యాపేట రోడ్డు పరిస్థితి మారకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి రోడ్డు మరవద్దు పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

# చిన్న బడికి చిరు కానుక : వెదిరే పూలమ్మ ఫౌండేషన్ చేయూత



**మునుగోడు ఆగస్టు13 (జనంసాక్షి):** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మునుగోడుకు వెదిరే పూలమ్మ ఫౌండేషన్ అధినేత విజయేందర్ రెడ్డి చిన్న బడికి చిరు కానుకను అందజేశారు. విద్యార్థిని విద్యార్థులు కూర్చోవడానికి ఎరుపు,ఆకుపచ్చ (కార్పెట్) పట్టాలను అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మునుగోడు మండల అధికారి ఇంచార్జి ఎంపీడీవో విజయభాస్కర్, ఇన్చార్జి మండల రెవెన్యూ అధికారి నేలపట్ల నరేష్ లు హాజరై మాట్లాడుతూ విద్యార్థి దశలోనే సమాజం పట్ల,గురువులను, తల్లిదండ్రులను,పెద్దలను గౌరవించడం,చదువుపై ఆసక్తి చూపితే భవిష్యత్తులో ఉన్నతమైన స్థాయిలో ఉంటారని విద్యార్థులకు సూచన చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సుంకరి బిక్షం గౌడ్, సుధాకర్ రెడ్డి, సంకు శంకర్,నాంపల్లి కృష్ణ,పాఠశాల అధ్యాపక బృందం,పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## పర్వతాలను సన్మానించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**చందంపేట ఆగష్టు 13 (జనంసాక్షి)** హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో ప్రదర్శన కళ - సాహిత్య, సాంస్కృతిక, సామాజిక అంశాల అధ్యయనం అనే అంశంపై లోతైన పరిశోధన పూర్తి చేసి, ఇటీవల తన సిద్ధాంత గ్రంథాన్ని విశ్వవిద్యాలయానికి సమర్పించిన నేరేడుగొమ్ము మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన పంబాల పర్వతాలను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ పంబాల పర్వతాలకు శాలువా కప్పి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రాంతీయ జానపద కళలపై, ముఖ్యంగా సామాజికంగా వెనుకబడి, అనాదరణకు గురైన సమూహాలపై జరిగే ఇలాంటి పరిశోధనలు భవిష్యత్తు తరాలకు చరిత్ర, సాంస్కృతిక వారసత్వాన్ని చేరవేస్తాయని అన్నారు. పర్వతాలు కృషి మరింత విస్తరించి, ఇతర పీడిత వర్గాల సాహిత్య, కళా చరిత్రలు వెలుగులోకి తీసుకురావాలని ఆయన అభిప్రాయపడ్డారు. అంతేకాక, త్వరలోనే పంబాల పర్వతాలు అసిస్టెంట్ ప్రొఫెసర్ హోదాలో ఉన్నత స్థానాన్ని పొందాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో పర్వతాలు నుంచి పరిశోధనలు, పబ్లికేషన్లు, పుస్తకాల రూపంలో వెలువడి, విశ్వవిద్యాలయ స్థాయి పరిశోధనలలో మార్గదర్శకంగా నిలవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సాంస్కృతిక సంఘాల ప్రతినిధులు, విద్యావేత్తలు, కళాకారులు పాల్గొన్నారు.



## నారాయణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయం ప్రారంభం

**సంస్థాన్ నారాయణపురం. ఆగస్టు 13. (జనం సాక్షి):** సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అనుమతితో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీను నాయక్ ఆధ్వర్యంలో నూతనంగా కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయాన్ని ప్రారంభించారు.తదనంతరం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వివిధ గ్రామాల బాధితులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,మండల నాయకులు,కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన 31 గ్రామపంచాయతీల గ్రామ శాఖ అధ్యక్షులు,కార్యకర్తలు అభిమానులు,అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.



## పట్టణంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

సమస్యలపై ప్రజలతో మాట్లాడి తెలుసుకొంటున్న ఎమ్మెల్యే బాలు నాయక్

**దేవరకొండ, ఆగష్టు 13(జనం సాక్షి)** దేవరకొండ పట్టణంలోని పలు వార్డుల్లో స్థానిక శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి బుధవారం సుడిగాలి పర్యటన చేపట్టారు. పట్టణంలోని 3వ వార్డులో కొండల్ రావు బంగ్లా నుండి రాయల్ ఫంక్షన్ హాల్ వరకు 50లక్షల రూపాయల వ్యయంతో,10వ వార్డులో నందిని రెస్టారెంట్ ప్రక్కన డిండి రోడ్డు నుండి గడ్డం శ్రీనివాస్ రెడ్డి ఇంటి వరకు 1.81కోట్ల రూపాయల వ్యయంతో టి యు ఎఫ్ ఐ డి సి నిధుల నుండి మంజూరు అయిన నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్థానికంగా ఉన్న ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి కాలనీలో మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తూ, అందరికీ అందుబాటు లో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో వీధితోపాటు ఆర్డిఓ, కమిషనర్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఉద్యమ గాయకుడు పాలకుర్తి శ్రీకాంత్ జన్మదిన వేడుకలు...



**తుంగతుర్తి ఆగస్టు 13 (జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్ర ఉద్యమ గాయకుడు పాలకుర్తి శ్రీకాంత్ జన్మదిన వేడుకలు తిరుమలగిరి మండల పరిధిలోని గుండెపురి గ్రామంలో గురువారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆర్జె ఫౌండేషన్ లో అనాథ ఆశ్రమం లో అన్నదాన కార్యక్రమం చేశారు ఈ మేరకు వారి మిత్రులు శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు జన్మదిన వేడుకలలో దేశగాని శ్రీనివాస్, జలగం వేణు, చిర్రబోయిన సోమరాజు,మడిపల్లిఅశోక్, లింగన్న, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# పరాయి దేశం పాట పాడే కుక్కలను తరిమికొట్టే రోజులు త్వరలో వస్తాయి

**భువనగిరి, ఆగష్టు 13 (జనంసాక్షి)** భారతీయ జనతా పార్టీ భువనగిరి శాఖ ఆధ్వర్య లో హర్ ఘర్ తిరంగ యాత్ర లో భాగంగా భువనగిరి పట్టణ కన్వీనర్ కట్కామోజు కిరణ్ అధ్యక్షతన వినాయక చౌరస్తా నుండి బాబు జగ్జీవన్ రావ్ చౌరస్తా వరకు తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జాతీయవాది శ్రీ రామకృష్ణ విద్యాసంస్థల చైర్మెన్ శ్రీ బండిరాజుల శంకర్ మాట్లాడుతూ దేశ విభజన గాయాల స్మృతి దినం ఆనాడు దేశ విభజన ఎవరెవరు సహకరించారు వారి చరిత్ర అందరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, విద్యార్థులు యువకులు, దేశభక్తులుగా భక్తులుగా మారితేనే దేశం సుసంపన్నంగా ఉంటుందని ప్రతి ఒక్క భారతీయుడు భారత దేశం పై ప్రేమ పెంచుకొని జాతీయవాదులుగా మారాలని ఆయన అన్నారు.ఈ దేశంలో ఉంటూ పరదేశం పాట పదే కుక్కలను తరిమికొట్టే రోజులు అతి త్వరలోనే వస్తాయి. అలాంటి దేశద్రోహులను తరిమికొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉండాలని ప్రజలందరూ దేశ భక్తులుగా మారాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూర్ అశోక్ గౌడ్ మాట్లాడుతూ మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోది జి పిలుపుమేరకు ప్రతి ఒక్క భారతీయుడు 15 వ తేదీ న మన మన ఇండ్లపై జాతీయ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో హర్ ఘర్ తిరంగా యాత్ర జిల్లా కన్వీనర్ సుర్వి శ్రీనివాస్, జిల్లా కోకన్వీనర్ దయ్యాల కుమారస్వామి , పట్టణ కో కన్వీనర్ కనుకుంట్ల రమేష్ బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణ రెడ్డి, పొత్తంశెట్టి రవీందర్, దాసరి మల్లేశం, పడమటి జగన్మోహన్ రెడ్డి, బిజెవైఎం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ సీనియర్ నాయకులు చందుపట్ల వెంకటేశ్వర్ రావు, నర్ల నర్సింగ్ రావు, జనపల్లి శ్యాంసుందర్ రెడ్డి, రచ్చ శ్రీనివాస్, పన్నల చంద్రశేఖర్, కందారి అచ్చయ్య, వైజయంతి, డివిఎన్ గౌడ్, పుల్ల శివ, కోళ్ల బిక్షపతి, తంగళ్ళపల్లి గిరిధరాచారి, మేకల పాండు, మంగు నరసింహారావు, సురేష్ రెడ్డి, సాధనేని ఉపేందర్, రాళ్ల బండి కృష్ణ చారి, ఉదుత భాస్కర్, తెల్జిరి శివలింగం యాదవ్, యాట వెంకటేష్, తుమ్మల నగేష్, సంతోష్, నవీన్ , మణికంఠ, సుధాకర్, నెమలి నందు, సిద్ధులు, విద్యార్థులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

భారతీయ జనతా పార్టీ భువనగిరి శాఖ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా యాత్రలో భాగంగా వినాయక చౌరస్తా నుండి బాబు జగ్జీవన్ రావు చౌరస్తా వరకు తిరంగా ర్యాలీ నిర్వహించిన కటిక మోజు కిరణ్



# సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**సీఎంఆర్ఎఫ్‌తో పేదల జీవితాల్లో వెలుగులు..!**

**ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలబడటం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం..!!**

**నేనావత్ బాలు నాయక్, దేవరకొండ ఎమ్మెల్యే**



**దేవరకొండ, ఆగష్టు 13 (జనంసాక్షి)**

సీఎం సహాయనిధి పథకం ద్వారా ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలబడటం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం వ్యవసాయ మార్కెట్ యార్డులో నియోజకవర్గానికి చెందిన వివిధ మండలాల లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. 166 మంది లబ్ధిదారులకు రూ. 57,46,500/- విలువైన సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. వీటితో పాటు షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మీ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధానంగా వైద్య చికిత్స, ప్రమాదాల అత్యవసర కుటుంబ అవసరాలు వంటి కారణాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఈ సహాయం అందించబడుతుందని,ప్రజల కష్టసుఖాలు తెలుసుకొని వారి సమస్యల పరిష్కారానికి పట్టణంలోని తన నివాసం వద్ద ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటున్నాను అని అన్నారు. లబ్ధిదారులు తమకు అందిన ఆర్థిక సహాయంపై ఎమ్మెల్యే కి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## షార్ట్ సర్క్యూట్ తో కాలి బూడిదైన ఇల్లు



ఆత్మకూరు (ఎస్) **(జనంసాక్షి):** మండల పరిధిలోని పాత సూర్యాపేట గ్రామానికి చెందిన ఎడవెల్లి మల్లయ్య ఇల్లు మంగళవారం అర్ధరాత్రి కురిసిన వర్షానికి షార్ట్ సర్క్యూట్ అయి అగ్ని ప్రమాదానికి గురైనది. సమాచారం అందిన వెంటనే బుధవారం నాడు ఆర్డీవో వేణుమాధవ్ రావు మరియు మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ తో కలసి బాధితుని ఇంటిని పరిశీలించి బాధితుడికి నాణ్యమైన 40 కిలోల బియ్యాన్ని కూరగాయలను అందజేశారు.

## మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

**మోత్కూరు ఎక్సైజ్ సీఐ రవిచంద్ర రెడ్డి**



మోత్కూరు, ఆగస్టు 13/(జనం సాక్షి): మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తాయని, వాటికి బానిసలై జీవితాలను పాడు చేసుకోవద్దని మోత్కూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ రవిచంద్ర రెడ్డి హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా మత్తు పదార్థాల నిర్మూలనలో భాగంగా బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.యువత మత్తు పదార్థాలకు త్వరగా ఆకర్షితులయ్యే అవకాశం ఎక్కువగా ఉందని ఆయన పేర్కొన్నారు.వాటి వినియోగం ఒకసారి మొదలైతే, జీవితాలు చీకటిలో మగ్గిపోతాయి. తల్లిదండ్రులకు తీరని వేదన మిగులుస్తాయని చెప్పారు. ఉన్నత లక్ష్యాలు పెట్టుకొని చదువులో రాణించాలని, సమాజానికి ఉపయోగపడే పౌరులుగా తీర్చిదిద్దుకోవాలని పిలుపునిచ్చారు.కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఎం. పరశురాములు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ క్రాంతి కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కె.నరసింహారెడ్డి, యాంటీ డ్రగ్స్ స్టూడెంట్ కౌన్సిలర్ సిహెచ్. లింగస్వామి,కన్వీనర్ సిహెచ్.అంజయ్య, లెక్చరర్లు వై.నర్సిరెడ్డి,ఎ.హరికృష్ణ,బి.ఆంజనేయులు, ఎం.సుజాత, పి.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అంకాలమ్మ తల్లి జాతరలో పాల్గొన్నా అభిషేక్ నాయక్



**చందంపేట ఆగష్టు 13 (జనం సాక్షి)**

చందంపేట మండలం చిత్రాల గ్రామంలో, అంకాలమ్మ తల్లి జాతర సందర్భంగా అంకాలమ్మ తల్లిని దర్శించుకొని ఇస్లావత్ అభిషేక్ నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన బి ఆర్ ఎస్ యువ నాయకుడు అభిషేక్ నాయక్ పాల్గొని అంకాలమ్మ తల్లి జాతర ఘనంగా చేశారు.అనంతరం వేదపండితులు ఆశీర్వచనలతో , తండా ప్రజలు సంప్రదాయ నృత్యాలతో బి ఆర్ ఎస్ యువ నాయకులు ఇస్లావత్ అభిషేక్ నాయక్ గారికి స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంకాలమ్మ తల్లి జాతరకు వచ్చిన భక్తులకు ఇబ్బంది కలగకుండా 15 వేలు తో మోటార్ ఇప్పించడం జరిగిందన్నారు. అంకాలమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలపై ఉండి సకాలంలో వర్షాలు కృషి ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో పాడిపంటలతో సుభిక్షం ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులు అందజేయడం అభినందనీయం



ఆత్మకూరు (ఎస్) **(జనంసాక్షి):** అక్షర ఫౌండేషన్ సూర్యాపేట ఆధ్వర్యంలో వంగేటి చెన్నారెడ్డి జ్ఞాపకార్థం వారి మనవడు వంగేటి కేశవరెడ్డి గారి సహకారంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పది వేల విలువ గల క్రీడా దుస్తులు అక్షర ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి రుద్రంగి కాళిదాసు బుధవారం అందజేశారు. కాళిదాసు మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి ఆరోగ్యమే మహాభాగ్యం అని అందుకే జీవితంలో అన్నిటికంటే ముఖ్యమైనది ఆరోగ్యమని అది క్రీడల వల్లనే సాధ్యమని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణ మాట్లాడుతూ క్రీడల వలన విద్యార్థులలో చురుకుదనం, జిజ్ఞాస, జ్ఞాపక శక్తి, మానసిక ప్రశాంతత కలుగుతుందని, చదువులో కూడా రాణించగలరని తెలిపారు. విద్య, వైద్య, క్రీడా, సాంస్కృతిక, సామాజిక రంగాలలో విశేష సేవలందిస్తున్న అక్షర ఫౌండేషన్ ను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వాదపల్లి మురళీకృష్ణ , దాత వంగేటి కేశవరెడ్డి, కందాల వెంకటరెడ్డి, ఒంగేటి రామచంద్రారెడ్డి, భూతం లింగయ్య, శిగ శ్రీనివాస్, బొల్లం కృష్ణయ్య,వనమాల శ్రీనివాస్, కిషన్ సింగ్, యాస మల్లారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు బి. శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల కారణంగా అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**



**కొండమల్లేపల్లి, ఆగష్టు 13 (జనంసాక్షి):** రాష్ట్ర వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో అధికారులు, సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే బాలు నాయక్ అధికారులకు ఆదేశించారు. ఎప్పటికప్పుడు స్థానికంగా సమాచారాన్ని సేకరించాలని పరిస్థితులను అంచనా వేసుకోవాలని వర్షాల కారణంగా అధికారులు అలసత్వం వహించరాదన్నారు. లోతట్టు ప్రాంతాలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని ఎంతటి భారీ వర్షాలు వచ్చినా ప్రాణ, ఆస్తి, పశుసంపదకు నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. భారీ వర్షాలకు ఇండ్లల్లోకి నీరు చేరిన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే బుధవారం మండల పరిధిలోని గౌరికుంట తండా గ్రామంలో సందర్శించి గ్రామ ప్రజలతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎవరు అధైర్య పడొద్దని వర్షాలు మొత్తం తగ్గాక పరిస్థితిని అంచనా వేసి భవిష్యత్తులో వర్షపు నీరు ఇండ్లలోకి రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటా మన్నారు. ఎట్టి పరిస్థితుల్లో తండావాసుల్లో వర్షాకాలంలో వరదలు ఇండ్లలోకి చేరకుండా వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు అవసరమైతే ఇరిగేషన్ శాఖ అధికారులకు అవసరమైన నిధులు వెంటనే చెల్లించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. వరదలు చేరిన కుటుంబాలలో ఎవరైనా అర్హులు ఉంటే వారికి ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. వారివెంట ఎంపిడిఓ బాలరాజు రెడ్డి, తహసిల్దార్ నరేందర్, ఆర్ఐ శ్రీనివాస్, ఇరిగేషన్ ఏఈలు సరిత, జ్యోతి, జైల్ సింగ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాయిని మాధవరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఎ సిరాజ్ ఖాన్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, గిరిజన సేవా సంఘం మండల అధ్యక్షుడు లాలు నాయక్, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, గంధం సురేష్, నజీర్ మౌలానా, కృష్ణ, దీప్లాల్, యాదగిరి, శివ, గ్రామ ప్రజలు తదితరులున్నారు.

## భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**అత్యవసరం అయితే తప్ప ఎవరూ బయటికి వెళ్ళకూడదు**

**ఆత్మకూరు (ఎస్ )ఎస్సై శ్రీకాంత్ గౌడ్**

ఆత్మకూరు (ఎస్) **(జనంసాక్షి):** ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆత్మకూరు (ఎస్ )ఎస్సై శ్రీకాంత్ గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వాగులు, కాలువలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని అలాంటి సమయంలో ఎవరూ కూడా దాటే ప్రయత్నం చేయకూడదని, అత్యవసరం అయితే తప్ప ఎవరూ బయటికి వెళ్ళకూడదని ఆయన ప్రజలకు సూచించారు. అదేవిధంగా పాడుబడిన మిద్దెలు, పడిపోయే స్థితిలో ఉన్న ఇళ్లల్లో, చెట్లకింద, వాగులవద్ద ఉండవద్దని సూచించారు. ముఖ్యంగా వచ్చే రెండు రోజులు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా ఇబ్బందులు కలిగితే వెంటనే 100 డయల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. వ్యవసాయ పనులు ప్రారంభం కావడంతో రైతులు పొలాల్లోకి వెళ్లి వర్షం కురుస్తున్న సమయంలో విద్యుత్ మోటార్ల వద్దకు వెళ్లి స్విచ్ ఆన్ చేయవద్దని, రైతులు పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రోడ్ల పక్కన వున్న విద్యుత్ స్తంభాలు పట్టుకుంటే విద్యుత్ షాక్ కొట్టే ప్రమాదం ఉందని అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి : జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్







**నల్గొండ బ్యూరో (జనంసాక్షి)**
డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పిలుపునిచ్చారు. బుధవారం నషా ముక్త్ భారత్ అభియాన్ లో బాగంగా మాదక ద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా యువత మాదక ద్రవ్యాలను తీసుకోవడం వల్ల జరిగే నష్టాలు, వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నల్గొండ జిల్లా కేంద్రం లోని యన్జీ కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థి దశలో మాదక ద్రవ్యాల మాయలో పడి జీవితం వృథా చేసుకోవద్దని, ఒక్కసారి డ్రగ్స్ వాడితే అది మెల్లమెల్లగా వ్యసనంగా మారే ప్రమాదం ఉందని అన్నారు. డ్రగ్స్ వాడకం వలన యువత యొక్క శారీరక, మానసిక ఆరోగ్య విచ్ఛిన్నం కావడంతో పాటు, ఆర్థిక సమస్యలు,సమాజంలో గౌరవం లేకుండా పోతుందని అన్నారు. మత్తుపదార్థాల బారిన పడడం వల్ల యువత బంగారు భవిష్యత్తు నాశనం అవుతోందని అన్నారు. కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు. డ్రగ్స్ మీద పోలీసులు చేస్తున్న పోరాటంలో యువత పాలుపంచుకోవాలని, డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండడంతో పాటు తమ దృష్టికి నిషేధిత డ్రగ్స్ సరఫరా మరియు వినియోగానికి సంబంధించిన సమాచారాన్ని తక్షణమే తెలియజేయాలని సూచించారు. యువత ఒక్కసారి డ్రగ్స్ సేవించి పట్టుబడి కేసు నమోదు అయితే భవిష్యత్తులో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలకు మరియు ఏ ఇతర దేశాలకు కూడా వెళ్ళే అవకాశం దొరకక జీవితం అంధకారంలోకి వెళ్తుందని తెలియజేశారు.
ఎవరైనా గంజాయి డ్రగ్స్ సేవిస్తే ఎన్డీపీఎస్ చట్టం – 1985 తో పాటు ఇతర చట్టాల ప్రకారం కఠిన కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. జిల్లాలో గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలను క్రయవిక్రయాలు, సరఫరా చేస్తున్నట్లు సమాచారం తెలిస్తే, టోల్ ఫ్రీ నెంబర్ 8712670266 కు సమాచారం తెలపాలని సూచించారు.అనంతరం మాదక ద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామి అవుతానని, డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ, నాతో పాటు ఏ ఒక్కరూ డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు, మరియు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తానని, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, టూ టౌన్ సీఐ రాఘవరావు, టూ టౌన్ ఎస్సై సైదులు, కళాశాల ప్రిన్సిపల్ ఉపేందర్, అధ్యాపకులు మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# అమెరికాతో వాణిజ్య ఒప్పందాలను ఉపసంహరించుకోవాలి

## ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పాదూరి గోవర్ధన శశిధర్ రెడ్డి

**వేములపల్లి ఆగస్టు 13 (జనంసాక్షి):**
భారతదేశ ప్రయోజనాలకు హాని కలిగించే అమెరికా ప్రత్యేక వాణిజ్య ఒప్పందాలు (ఎఫ్ టి ఎ) తక్షణమే ఉపసంహరించుకోవాలని, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పాదూరి గోవర్ధన శశిధర్ రెడ్డి డిమాండ్ చేశారు . బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వేములల్లి మండల కేంద్రంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దాహనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమెరికా విధించిన 25హ 50 శాతం సుంకాలను వ్యతిరేకించి,వ్యవసాయ మార్కెటింగ్ పై జాతీయ విధాన చట్టం, కొత్త జాతీయ సహకార విధానాన్ని రద్దు చేయాలన్నారు.అన్ని పంటలకు కనీస మద్దతు ధర సి2050 శాతం ఫార్ములాపై నిర్ణయించి. కొనుగోలుకు హామీ ఇవ్వడానికి ఒక చట్టాన్ని రూపొందించాలన్నారు.విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించడం, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును నిషేధించి. పెండింగ్లో ఉన్న విద్యుత్ బిల్లులను మాఫీ చేస్తూనే, గ్రామీణ ప్రాంతాలకు 300 యూనిట్ల ఉచిత విద్యుత్, గ్రామీణ ప్రాంతాలకు రోజుకు 24 గంటల విద్యుత్ అందించాలన్నారు. ల్యాండ్ పూలింగ్ విధానాన్ని తిరస్కరించి ,2013 భూసేకరణ చట్టం అమలు చేసి.ప్రభుత్వ పాఠశాలలను మూసివేసే విధానాన్ని, నదులలో ఉచితంగా చేపలు పట్టే హక్కును మత్స్యకార సమాజం నుండి లాక్కునే ఉత్తర్వును ఉపసంహరించుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు రోండి శ్రీనివాస్ ,మండల నాయకులు కోడిరెక్క వెంకన్న, వడ్డగాని సైదులు గౌడ్, నాయకులు వీరయ్య వెంకటరెడ్డి వెంకటేశ్వర్లు నారాయణ సతీష్ నరేష్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం మాత్రమే ఇండ్లు నిర్మించుకోవాలి

## రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ చీఫ్ ఇంజనీర్ చైతన్యకుమార్

**తిరుమలగిరి (సాగర్) ఆగస్టు 13 (జనంసాక్షి):**
ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఇల్లు నిర్మించుకోవాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ చీఫ్ ఇంజనీర్ చైతన్యకుమార్ అన్నారు. బుధవారం మండలంలోని నాయకుని తండా. తిమ్మాయిపాలెం, నెల్లికల్ గ్రామాలలో ఆయన ఇందిరమ్మ ఇండ్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో లబ్ధిదారులతో ఆయన మాట్లాడుతూ , లబ్ధిదారులు స్టీలు ,సిమెంటు వంటివి ఎక్కువగా వాడటం వలన ఇంటి వ్యయం పెరుగు తుందని , ప్రభుత్వం నిర్దేశించిన కొలతల కాకుండా ఎక్కువ కొలతలతో ఇండ్లు నిర్మించుకుంటే వ్యయం పెరిగే అవకాశం ఉన్నదన్నారు. కావున నిర్దేశించిన ప్రకారమే ఇల్లు నిర్మించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకుంటే దశలవారీగా ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తుందని తెలిపారు. వీరి వెంట గృహ నిర్మాణ శాఖ పీడి రాజకుమార్ ,గృహ నిర్మాణ శాఖ ఇంజనీర్లు తదితరులు ఉన్నారు.

# పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల సహకారం అభినందనీయం

**పెన్ పహాడ్ ఆగస్టు 13 (జనం సాక్షి) :**
పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు సహకారాలు అందించడం అభినందనీయమని మండల విద్యాధికారి ఎన్. రవి అన్నారు.మండల పరిధిలోని మహమ్మదాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల(ఎంపీపీ ఎస్)కు పూర్వ విద్యార్థులు కలిసి మైక్ సెట్ ను అదేవిధంగా స్పోర్ట్స్ మెటీరియల్స్ (ఆట పరికరాలు) ను బుధవారం అందించారు. మండల విద్యాధికారి ఎన్. రవి, అనంతారం క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు, గ్రామంలోని ప్రజలు, దాతలు ముందుకు రావాలని కోరారు. ఆశ జ్యోతి ఫౌండేషన్ ద్వారా శ్రీరామ్, వెంకట్, విద్యార్థులకు బ్యాగులు రాత పుస్తకాలు అందించారు. స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను సముద్రాల పవన్, తనూజ లు బహుకరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులైన దాతలు అంకతి వెంకన్న, సలిగంటి నాగేందర్, సముద్రాల రాంబాబు, రామినేని వెంకటయ్య, సముద్రాల సత్యం, శ్రీరామ్ మధు, గుండు రామారావు, శ్రీరామ్ అంజి, బచ్చు వేణు, గుండు సైదులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వేములపల్లి మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ఎస్ఐ వెంకటేశ్వర్లు



**వేములపల్లి ఆగస్టు 13 (జనంసాక్షి):**
ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అకాల వర్షాల కారణంగా వేములపల్లి మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని మండల ప్రజలు వాగులు వంకలు దగ్గరికి వెళ్ళకుండా ఉండాలన్నారు. మండలంలోని లక్ష్మీదేవి గూడెంవద్ద వాగుపొంగి పొర్లు తుందని ప్రజలు ఎవరు చేపల వేటకు వెళ్ళవద్దని, భారీ వర్షాల కారణంగా మూసి నది పరివాహకప్రజలుఅప్రమత్తంగా ఉండాలని, వాగులు ,కుంటలు దగ్గరికి వెళ్లకుండా అవసరమైన భద్రత చర్యలు పాటించాలని ఆయన కోరారు. మండలంలోని మూసి నది పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఎవరు కూడా నది ప్రవాహం దగ్గరికి వెళ్ళకూడదని,భారీ వర్షాల కారణంగా అవసరమైతే తప్ప బయటికి వెళ్ళకూడదన్నారు. మూసీ నది వాగు చాలా ఉధృతంగా ప్రవహిస్తునందున మూసి నది చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఎవరు కూడా చేపల వేటకు గాని, వాగులు వంకలు దగ్గరికి వెళ్లకుండా మండల ప్రజలు తగు జాగ్రత్తలు వహించాలని ఎస్ఐ అన్నారు.

# అసభ్య పదజాలంతో దూషించిన పంచాయతీ కార్యదర్శి పై ఫిర్యాదు

వేములపల్లి ఆగస్టు 13 (జనంసాక్షి)
వేములపల్లి మండల కేంద్రానికి చెందిన పంచాయతీ కార్యదర్శి పై గ్రామ తాజా మాజీ పదవ వార్డు సభ్యుడు పుట్టల సందీప్ బుధవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్, తో పాటు డివిజన్ పంచాయతీరాజ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. .వేములపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన బోనాల పండుగ సందర్భంగ స్థానిక పెద్ద మనుషు లు కొంతమంది చందాలు వేసి పండుగను జరిపించడం జరిగిందని.ఈ విషయమై పుట్టల సందీప్ పంచాయతీ కార్యదర్శి కి ఫోన్ చేసి దాతల వివరాలు గ్రామ పంచయతీకి సంబంధించిన వాట్సప్ గ్రూపులో పెట్టగలరు ఊరిలోని పెద్దమనుషులు చూస్తారు అని కోరడంతో అసభ్య పదజాలంతో దూషించారని ఈ విషయమై గ్రామపంచాయతీ కార్యదర్శులు పై చర్య తీసుకోవాలని ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని సందీప్ తెలిపారు.